


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 18 సెప్టెంబరు 2021 | సంపుటి : 03 | సంచిక : 41 | పేజీలు : 4 | వెల : రూ 3-00


# గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం: సీఎం జగన్



**హోం, గిరిజన సంక్షేమం, వివిధ శాఖల అధికారులతో సీఎం జగన్ సమీక్ష**
**కేంద్ర హోం శాఖ సమావేశం నేపథ్యంలో సీఎం సమావేశం**

అమరావతి: వామపక్ష తీవ్రవాదంపై కేంద్ర హోంశాఖ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వంలోని పలు శాఖలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సెప్టెంబరు 26న సమావేశం నేపథ్యంలో హోం, గిరిజన సంక్షేమంతో పాటు వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో కేంద్ర హోంశాఖ సమావేశంలో ప్రస్తావించనున్న అంశాలపై చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, పాఠశాలలు, ఇతర మౌలిక వసతుల కల్పన విషయంలో కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చ జరిపారు.రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు, తదితర అంశాలను సమావేశంలో డీజీపీ వివరించారు. మావోయిస్టుల కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని డీజీపీ తెలిపారు. సాయుధ మావోయిస్టుల బలం సుమారు 50కి పరిమితమైందన్నారు. ప్రస్తుతం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకే పరిమితమైందని డీజీపీ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు గిరిజనుల జీవితాలపై విశేష ప్రభావం చూపుతున్నాయన్నారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా వారి గడప వద్దకే సేవలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అతిపెద్ద కార్యక్రమమని, దీనిపట్ల గిరిజనులు సంతోషంగా ఉన్నారని డీజీపీ వెల్లడించారు. మావోయిస్టుల రిక్రూట్‌మెంట్ పట్ల గిరిజన యువకులు ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలే దీనికి ప్రధాన కారణమని డీజీపీ అన్నారు.గతంలో ఎన్నడూలేని విధంగా గిరిజనులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చాంఅంతేకాదు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న గిరిజన రైతులకు రైతు భరోసాకూడా ఇస్తున్నాంప్రతి ఏటా రూ. 13,500 గిరిజన రైతుల చేతిలో పెడుతున్నాంఆ భూముల్లో బోర్లు వేసి, పంటల సాగుకోసం కార్యాచరణకూడా రూపొందించాం:దీన్ని అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తాంఆసరా, చేయూత, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలతో గిరిజనులకు జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం31,155 ఎకరాల డీకేటీ పట్టాలను 19,919 మంది గిరిజనులకు ఇచ్చాంగ్రామ సచివాలయాల్లో ఉద్యోగాలు ఇచ్చాంవాలంటీర్లగా వారిని నియమించాంతద్వారా పెద్ద సంఖ్యలో గిరిజనులకు ఉద్యోగాల కల్పన జరిగిందివారి గ్రామాల్లోనే వారికి ఉద్యోగాలు ఇచ్చాంస్థానిక సంస్థల ఎన్నికల్లో ట్రైబల్‌ప్రాంతాల్లో గిరిజనులకు పూర్తి రిజర్వేషన్ ఇచ్చాంఈ కార్యక్రమాలన్నీ కూడా గిరిజనుల జీవన ప్రమాణాలను కచ్చితంగా పెంచుతాయి36 షెడ్యూలు మండలాల్లో పాఠశాలలు, హాస్టళ్లను నాడు ? నేడు కింద 10అంశాల ద్వారా మెరుగుపరుస్తున్నాంనాడు నేడు కార్యక్రమాలకు తగిన సహకారం అందించాల్సిందిగా కేంద్రాన్ని కోరాలన్న సీఎంఅలాగే షెడ్యూలు ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో చేస్తున్న నాడు?నేడు కార్యక్రమాలకూ తగిన సహకారాలు అందించాలంటూ కేంద్రాన్ని కోరాల్సిందిగా అధికారులకు సూచించిన సీఎంట్రైబల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న టవర్ల మ్యాపింగ్ జాగ్రత్తగా చేయాలని సమావేశానికి హాజరైన టెలికాం అధికారులకు సీఎం ఆదేశందాదాపు 400 టవర్ల ద్వారా 900 గ్రామాలకు టెలికాం సౌకర్యం కల్పిస్తున్నామన్న అధికారులుసమగ్రంగా ఇంటర్నెట్, మొబైల్ టెలికాం సౌకర్యం ఇచ్చేలా విధానం ఉండాలన్న సీఎందీనిపై ఒక ప్రణాళిక రూపొందించి, ఆమేరకు కేంద్రం సహకారం కోరాలన్న సీఎంఒక్క గ్రామం కూడా మిగిలిపోకుండా అన్ని గిరిజన గ్రామాలకూ ఇంటర్నెట్, మొబైల్ సౌకర్యం కల్పించే దిశగా అడుగులేయాలన్న సీఎంగ్రామ సచివాలయాలు ఉన్న ప్రతిచోటా కూడా పోస్టాఫీసు ఉండేలా చర్యలు తీసుకోవాలన్న సీఎంఆ మేరకు మ్యాపింగ్ చేసుకుని , మిగిలిన పోస్ట్ ఆఫీసులు తెరిచేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలన్న సీఎంట్రైబల్ యూనివర్శిటీని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్న సీఎంగిరిజనుల్లో చాలామంది పిల్లలకు ఆధార్ లేదన్న అధికారులుట్రైబల్ ప్రాంతాల్లో అన్ని గ్రామ సచివాలయాలను ఆధార్ సెంటర్లుగా గుర్తించేలా కూడా కేంద్రాన్ని కోరాలన్న సీఎం ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమం) పాముల పుష్పశ్రీవాణి, హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతం సవాంగ్, ప్రిన్స్‌పల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఎన్ ప్రతీప్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, ఇంటెలిజెన్స్ చీఫ్ కే వి రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ రంజిత్ బాషా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రపంచ శాంతికి అతిపెద్ద విఘాతంగా మారుతున్న తీవ్రవాదం

**షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో ప్రధాని మోదీ ఆందోళన**



న్యూఢిల్లీ సెప్టెంబర్ 17 పెరిగిపోతున్న తీవ్రవాదం ప్రపంచ శాంతికి అతిపెద్ద విఘాతంగా మారుతున్నట్లు ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేసారు.. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో వర్చువల్ రీతిలో పాల్గొన్న ఆయన సభ్య దేశాలను ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌ను ఆక్రమించిన తాలిబన్ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ.. తీవ్రవాదుల ఆగడాల వల్ల ప్రపంచ శాంతి దెబ్బతింటోందన్నారు. ప్రాంతీయ స్థిరత్వంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన.. గ్రూపులోని సభ్యులంతా కనెక్టివిటీ, నమ్మకం లాంటి అంశాలపై పరస్పరం పనిచేయాలన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఏం జరుగుతుందో అందరికీ తెలుసు అని, అక్కడ రాడికలైజేషన్, తీవ్రవాదం పెరగకుండా చూడాల్సిన బాధ్యతను ఎస్సీవో సభ్యులు నిర్వర్తించాలన్నారు. సెంట్రల్ ఏషియా చరిత్రను పరిశీలిస్తే, అక్కడ ప్రగతిశీల సంస్కృతులు, విలువలు సమ్మిళితం అయ్యాయన్నారు. కొన్ని శతాబ్దాల పాటు సూఫిజం ఇక్కడ వర్ధిల్లిందన్నారు. ఆసియా ప్రాంతమంతా అది వ్యాపించిందని, ఇక్కడ ప్రాంతీయ సంస్కృతుల్లో ఆ పద్ధతులను చూడవచ్చు అని ప్రధాని మోదీ తెలిపారు. సెంట్రల్ ఏషియాలో ఉన్న చారిత్రక వారసత్వాన్ని పరిశీలిస్తే, ఎస్సీవో సభ్యదేశాలు తీవ్రవాదంపై కలిసి పోరాడాల్సి వస్తోందన్నారు. ఇండియాతో పాటు అన్ని ఎస్సీవో సభ్యదేశాల్లో ఇస్లామ్‌తో అనుబంధం కలిగి ఉన్న ఎన్నో ఇన్‌స్టిట్యూషన్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. షాంఘై సహకార సంస్థ 2001లో ఏర్పాటైంది. కజకిస్తాన్, చైనా, కిర్గిస్తాన్, రష్యా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఇండియా, పాకిస్థాన్, ఇరాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. పొరుగు సంబంధాలను, పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవాలన్న లక్ష్యంతో ఎస్సీవోను ప్రారంభించారు.

# అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ నిరసన

గుంటూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ నాయకుడు అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆందోళన చేపట్టింది. సీఎం జగన్‌పై అయ్యన్న పాత్రుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే జోగి రమేష్‌తో పాటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. ఉండవల్లిలోని చంద్రబాబు ఇంటి వద్ద నిరసన చేపట్టాయి. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.చంద్రబాబు తక్షణమే క్షమాపణ చెప్పాలని చంద్రబాబు ఇంటివద్ద వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో జోగి రమేశ్ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా.. అక్కడికి చేరుకున్న టీడీపీ కార్యకర్తలు ఆయన కారుపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై జోగి రమేష్ మాట్లాడుతూ.. చంద్రబాబు ఓ గుండా అని మండిపడ్డారు. టీడీపీ నేతలను చంద్రబాబు రెచ్చగొడుతున్నారని అన్నారు. చందబాబు కావాలనే తనపై రాళ్లు వేయించారని మండిపడ్డారు. తన కారుపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని అన్నారు. దమ్ముంటే చంద్రబాబు బయటకు రావాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు క్షమాపణ చెప్పాల్సిందే.. లేకుంటే రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. టీడీపీ కార్యకర్తల దాడిపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. జోగి రమేష్‌పై టీడీపీ నేతలు దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. శాంతియుత నిరసన తెలుపుతుంటే దాడులు చేస్తారా? అని నిలదీశారు. బుద్ద వెంకన్న, టీడీపీ కార్యకర్తలు గూండాల్లా వ్యవరించారని తెలిపారు. జోగి రమేష్‌పై దాడి చేశారని, కారు అద్దాలు ధ్వంసం చేశారని మండిపడ్డారు. పరిషత్ ఎన్నికలపై హైకోర్టు తీర్పును టీడీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. అయ్యన్న పాత్రుడు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.అయ్యన్న పాత్రుడితో చంద్రబాబే మాట్లాడించారని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. కుల,మత ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాళ్లు, కర్రలతో జోగి రమేష్‌పై దాడి చేశారన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా టీడీపీ నాయకులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై దాడికి దిగారన్నారు. రౌడీ మూకలతో దౌర్జన్యాలకు దిగారని అప్పిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జోగి రమేష్‌పై కిరాయి గూండాలతో చంద్రబాబు దాడి చేయించారని ఎమ్మెల్యే మేరుగ నాగార్జున నిప్పులు చెరిగారు. శాంతియుతంగా నిరసన తెలిపిన జోగి రమేష్‌పై దాడి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీలను పెట్టి రాజకీయాలు చేయాలనుకుంటే చూస్తూ ఊరుకోం అని మేరుగ నాగార్జున మండిపడ్డారు.



# రాజు ఆత్మహత్యపై విచారణ

**4 వారాలు గడువిచ్చిన హైకోర్టు**
**విచారణ జరిపి నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని వరంగల్ మెజిస్ట్రేట్‌కు ఆదేశం**




హైదరాబాద్: సైదాబాద్ ఘటన నిందితుడు రాజు మృతిపై తెలంగాణ హైకోర్టు జ్యుడీషియల్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విచారణ జరిపి నాలుగు వారాల్లో సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించాలని తెలిపింది. ఈ మేరకు వరంగల్ మూడో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌కు న్యాయస్థానం ఆదేశించింది. రాజు మృతిపై పౌర హక్కుల సంఘం నేత పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజును పోలీసులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని పిటిషనర్ వాదనలు వినిపించారు.అయితే ఆ వాదనలకు అడ్వకేట్ జనరల్ ప్రసాద్ ప్రతివాదనలు చేశారు. రాజు ఆత్మహత్య చేసుకున్నాడని స్పష్టం చేసింది. రాజు ఆత్మహత్యపై ఏడుగురి సాక్ష్యాల నమోదు ప్రక్రియ, పోస్టుమార్టం వీడియో చిత్రీకరణ చేసినట్లు ఏజీ నివేదిక ఇచ్చారు. ఆ వీడియోలను రేపు రాత్రి 8 గంటల్లోగా వరంగల్ జిల్లా జడ్జికి అప్పగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేషన్ ఘన్‌పూర్ సమీపంలో రైల్వే పట్టాలపై గురువారం ఉదయం రాజు మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే పోలీస్ వర్గాలు మాత్రం రాజుది ఆత్మహత్య అని స్పష్టంగా చెబుతున్నారు. కానీ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పౌర హక్కుల నాయకుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు.

# వైకాపా నేతలు తాలిబన్లను మించిపోయారు

**అచ్చేన్నాయుడు**


అమరావతి సెప్టెంబర్ 17 జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆఫ్ఘనిస్తాన్ గా మార్చేశారు. చంద్రబాబు నివాసం దగ్గర వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఖబడ్దార్ జగన్మోహన్ రెడ్డీ-ఇంతకింతా బదులు తీర్చుకుంటామని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారు.



ప్రజాస్వామ్యం మంటగలిసింది. చంద్రబాబు ఇంటి ముట్టడికి వైసీపీ గూండాలు ప్రయత్నించడం దారుణమైన చర్య. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవనడానికి ఈ ఘటనే నిదర్శనం. ఫ్యాక్షన్ రాజకీయాలకు అలవాటుపడిన జగన్ రెడ్డి ఏపీని ఆఫ్ఘనిస్థాన్ గా మార్చేశారు. వైసీపీ నేతలు తాలిబన్లను మించిపోయారు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనపై ప్రతిపక్షంగా మాట్లాడటం తప్పా? ప్రజా సమస్యలపై నిలదీస్తే గూండాగిరి చేస్తారా? జోగి రమేష్ ఎమ్మెల్యేనా లేక గూండానా? మాజీ ముఖ్యమంత్రి, జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న చంద్రబాబు గారి ఇంటిపై రౌడీ మూకను వేసుకొచ్చి రాళ్ల దాడి చేయడమేంటి? దాడిని అడ్డుకున్న టీడీపీ నేతలపై రాళ్ల దాడి చేయడం అరాచక పాలనలోనే చూస్తున్నాం. రెండున్నరేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. అధికారాన్ని, పోలీసులను గుప్పిట్లో పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి ఇలాంటి దాడులకు ప్రోత్సహిస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలి. లేదంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతామని అన్నారు.

# తిరుమల ప్రతిష్టకు భంగం కలుగుతుంది

**చంద్రబాబు**




అమరావతి సెప్టెంబర్ 17 ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు లేఖ రాసారు. తిరుమల ప్రతిష్ట, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలు వున్నాయని అయన అన్నారు. వ్యాపార ధోరణితో, రాజకీయ ప్రయోజనాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం జంబో బోర్డు గురించి అయన లేఖలో పేర్కొన్నారు. తిరుమల తిరుపతి పుణ్య క్షేత్రం ఆధ్యాత్మిక చింతనకు, సనాతన హైందవ ధర్మానికి ప్రతీక. అలాంటి పవిత్ర క్షేత్రాన్ని వ్యాపార సంస్థగా మార్చడం అత్యంత బాధాకరం. ప్రపంచంలో అతిపెద్ద ఆధ్యాత్మిక, ధార్మిక సంస్థగా పేరు ప్రఖ్యాతి కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సరికాదు. భక్తి భావం, సేవా స్ఫూర్తి కలిగిన వారితో ఏర్పాటవ్వాల్సిన టీటీడీ బోర్డులో పారిశ్రామికవేత్తలు, అవినీతిపరులు, నేరస్తులు, కళంకితులకు చోటు కల్పించడాన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన టీటీడీకి ముందెన్నడూ లేని విధంగా 81 మందితో జంబో బోర్డు ఏర్పాటు చేయడం గర్హణీయం. గతంలో ఏ ముఖ్యమంత్రి హయాంలో కూడా ఇంత మందితో జంబో బోర్డు ఏర్పాటు చేయడం జరగలేదు. ఈ జంబో బోర్డు ఏర్పాటులో స్వార్థ ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వామివారిపై భక్తి భావంతో, స్వామివారి సేవలో తరించే వారికి బోర్డులో ప్రాధాన్యమివ్వకుండా.. కొంతమంది వ్యక్తుల సేవలో మునిగి తేలే వారికే అవకాశం ఇచ్చారన్నది సుస్పష్టం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న తిరుమల ప్రాశస్త్యాన్ని, పవిత్రతను, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా రాజకీయ, వ్యాపార ప్రయోజనాలతో జంబో బోర్డు ఏర్పాటు చేశారు. అనర్హులను సభ్యులుగా నియమించి శ్రీవారి ఆలయ ప్రతిష్టను, భక్తుల మనోభావాలను కించపరిచారు. సామాన్య భక్తుల దర్శనాలకు రకరకాల నిబంధనలు విధించి.. వీఐపీల సేవలో తరించే విధానాన్ని ప్రస్తుతం చూస్తున్నాం. సుదీర్ఘ చరిత్ర కలిగిన తిరుమల తిరుపతిలో అడుగడుగునా భక్తిభావ తరంగాలు కదలాడాలి. కానీ, రాజకీయ ప్రయోజనాల కోసం సాంప్రదాయాలను గాలికొదిలేసి తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారు. ధర్మకర్తల మండలిలో సభ్యత్వమంటే భక్తి భావానికి ప్రతీకగా ఉండేది. గతంలో సభ్యత్వం కల్పించాలనుకుంటే వారి వ్యక్తిగత గుణ గణాలను పరిశీలించి బోర్డులో సభ్యత్వం కల్పించేవారు. కానీ నేడు స్వప్రయోజనాల కోసం.. రాజకీయ నిరుద్యోగులకు ధర్మకర్తల బోర్డును కేంద్రంగా మార్చారు.

# 'తప్పుడు లెక్కలతో ప్రజలను బురిడీ కొట్టించలేరు'

**ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**

అమరావతి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వృద్ధిరేట్లపై టీడీపీవి తప్పుడు లెక్కలని ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. కరోనాకు ముందు ఏడాది 2019-2020లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి 7.23 శాతంగా ఉన్నట్ల తెలిపారు. వ్యవసాయరంగంలో 7.91 శాతం, పారిశ్రామిక రంగంలో 10.24 శాతం వృద్ధి ఉన్నట్లు చెప్పారు. 20202-2021 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఇండెక్స్‌లో ఏపీకి 3వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. నీతిఆయోగ్ నివేదిక ప్రకారం పేదరిక నిర్మూలన, అసమానతల తగ్గింపులో ఏపీకి 5,6 స్థానాలు వచ్చాయని పేర్కొన్నారు.తప్పుడు లెక్కలతో టీడీపీ నేతలు ప్రజలను బురిడీ కొట్టించలేరని ఆయన మండిపడ్డారు. ప్రతి పక్షంలో ఉండి ఏ మాత్రం బాధ్యత లేకుండా యనమల రామకృష్ణుడు రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తూ, గందరగోళపరిచే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. వ్యవసాయ రంగం యొక్క వృద్ధి రేటు దాచిపెట్టి టీడీపీకి అనుకూలమైన లెక్కల చెప్పి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.



# సంపాదకీయం

శనివారం 18 సెప్టెంబరు 2021

## వేడెక్కుతున్న మహాసముద్రాలు... ప్రమాద ఘంటికలు

భవిష్యత్తులో వాతావరణ మార్పుల గురించి మన అవగాహనకు ఈ శతాబ్దంలో సముద్ర మట్టాలు ఎంత పెరిగే అవకాశం ఉందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. అయితే, మునుపటి అంచనాలు విస్తృతమైన అనిశ్చితిని సృష్టించాయి. నేచర్ క్లైమేట్ ఛేంజ్‌లో ప్రచురించిన ఒక పరిశోధన, ప్రపంచంలోని స్వయంప్రతిపత్త శ్రేణి సేకరించిన 15 సంవత్సరాల లెక్కల సహాయంతో, మన మహాసముద్రాలు ఎంత వేడెక్కబోతున్నాయో.. సముద్ర మట్టం పెరుగుదలకు దాని సహకారం గురించి మెరుగైన అంచనా వేసింది. విశ్లేషణ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో నాటకీయ తగ్గింపులు లేకుండా, ఈ శతాబ్దం చివరినాటికి, సముద్రపు ఎగువ 2,000 మీటర్లు 2005-19 సమయంలో గమనించిన వార్మింగ్ కంటే 11-15 రెట్లు వేడెక్కే అవకాశం ఉంది. నీరు వేడెక్కుతున్న కొద్దీ విస్తరిస్తుంది. కాబట్టి ఈ వేడెక్కడం వల్ల సముద్ర మట్టాలు 17-26 సెంటీమీటర్లు పెరుగుతాయి. ఇది మొత్తం అంచనా వేసిన పెరుగుదలలో మూడింట ఒక వంతు. లోతైన సముద్రపు వేడెక్కడం, హిమానీనదాలు, ధ్రువ మంచు పలకల ద్రవీభవనంతో పాటు సముద్రపు వేడెక్కడం అనేది మన శిలాజ ఇంధనాల దహనం ఫలితంగా వాతావరణంలో పెరుగుతున్న గ్రీన్‌హౌస్ వాయువు సాంద్రత ప్రత్యక్ష పరిణామం. దీని ఫలితంగా సూర్యుడి నుండి వచ్చే శక్తి, అంతరిక్షంలోకి వెలువడే శక్తి మధ్య అసమతుల్యత ఏర్పడుతుంది. గత 50 సంవత్సరాలలో వాతావరణ వ్యవస్థలో 90 % అదనపు ఉష్ణ శక్తి సముద్రంలో నిల్వ అయింది. వేడెక్కే మహాసముద్రాలు సముద్ర మట్టాలు పెరగడానికి కారణమవుతాయి, అది నేరుగా వేడి విస్తరణ ద్వారా, పరోక్షంగా మంచు పొరలు కరగడం ద్వారా జరుగుతుంది. వార్మింగ్ మహాసముద్రాలు సముద్ర పర్యావరణ వ్యవస్థలను కూడా ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు పగడపు బ్లీచింగ్ ద్వారా, ఉష్ణమండల తుఫానులు ఏర్పడటం వంటి వాతావరణ సంఘటనలలో పాత్ర పోషిస్తాయి. 19 వ శతాబ్దంలో సముద్ర ఉష్ణోగ్రతల క్రమబద్ధమైన పరిశీలనలు ప్రారంభమయ్యాయి. అయితే 20 వ శతాబ్దం ద్వితీయార్థంలో మాత్రమే ప్రపంచవ్యాప్తంగా సముద్రపు వేడి కంటెంట్‌ను స్థిరంగా కొలవడానికి తగినంత పరిశీలనలు జరిగాయి. 1970 ల నుండి ఈ పరిశీలనలు సముద్రపు వేడి కంటెంట్ పెరుగుదలను సూచిస్తున్నాయి. కానీ, ఈ కొలతలు గణనీయమైన అనిశ్చితులను కలిగి ఉన్నాయి. ఎందుకంటే పరిశీలనలు సాపేక్షంగా తక్కువగా ఉన్నాయి. ప్రత్యేకించి దక్షిణ అర్ధగోళంలో, 700 మీ కంటే తక్కువ లోతులో. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి, ఆర్గో ప్రాజెక్ట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న డేటాను సేకరించడానికి స్వయంప్రతిపత్త ప్రొఫైలింగ్ ఫ్లోట్‌లను ఏర్పాటు చేసింది. 2000 ల ప్రారంభం నుండి, వారు మహాసముద్రాల ఎగువ 2,000 మీటర్లలో ఉష్ణోగ్రతను కొలుస్తున్నారు. దాని డేటాను శాటిలైట్ ద్వారా ప్రపంచంలోని విశ్లేషణ కేంద్రాలకు పంపిస్తున్నారు. ఈ డేటా ఏకరీతి అధిక నాణ్యతతో ఉంటుంది. చాలావరకు బహిరంగ మహాసముద్రాలను కవర్ చేస్తుంది. తత్ఫలితంగా, ప్రపంచ మహాసముద్రాలలో పేరుకుపోతున్న వేడి మొత్తం గురించి మనం చాలా మెరుగైన అంచనాను లెక్కించగలిగాము. ఈ శతాబ్దం ప్రారంభంలో గ్లోబల్ ఉపరితల వేడెక్కడం తాత్కాలిక మందగింపు సమయంలో ప్రపంచ మహాసముద్ర వేడి కంటెంట్ నిరంతరం పెరుగుతూనే ఉంది. వాతావరణంలో సహజ వార్షిక హెచ్చుతగ్గుల వల్ల ఉపరితలం వేడెక్కడం కంటే సముద్రపు వేడెక్కడం తక్కువగా ప్రభావితమవుతుంది. భవిష్యత్తులో సముద్ర వేడెక్కడాన్ని అంచనా వేయడానికి, అర్గో పరిశీలనలను ప్రాతిపదికగా తీసుకోవాలి. వాటిని భవిష్యత్తులో అంచనా వేయడానికి వాతావరణ నమూనాలను ఉపయోగించాలి. కానీ అలా చేయడానికి, ఆర్గో డేటా అందించిన సముద్రపు వేడి కొత్త, మరింత ఖచ్చితమైన ప్రత్యక్ష కొలతలతో ఏ మోడల్స్ దగ్గరి ఒప్పందంలో ఉన్నాయో తెలుసుకోవాలసి ఉంటుంది. 2081?2100 నాటికి, ప్రపంచ గ్రీన్‌హౌస్ ఉద్గారాలు వాటి ప్రస్తుత అధిక పథంలో కొనసాగుతున్న దృష్టాంతంలో, 2005-19 సమయంలో గమనించిన వేడెక్కడం కంటే 11-15 రెట్లు సముద్రం ఎగువ 2,000 మీటర్లు వేడెక్కే అవకాశం ఉందని పరిశోధకులు కనుగొన్నారు. ఇది సముద్ర ఉష్ణ విస్తరణ నుండి 17-26 సెంటీమీటర్ల సముద్ర మట్టం పెరుగుదలకు అనుగుణంగా ఉంటుంది. వాతావరణ నమూనాలు భవిష్యత్తులో వివిధ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల శ్రేణి ఆధారంగా కూడా అంచనాలను రూపొందించగలవు. బలమైన ఉద్గారాల తగ్గింపులు, ఉపరితల గ్లోబల్ వార్మింగ్‌ని 2 డిగ్రీల సెల్సియస్ లోపల పారిశ్రామిక పూర్వ ఉష్ణోగ్రతలకు తీసుకురావడానికి అనుగుణంగా, సముద్రం ఎగువ 2,000ఎ లో అంచనా వేసిన వార్మింగ్‌ను సగానికి తగ్గిస్తుంది. అంటే సముద్రపు వేడెక్కడం ఐదు నుండి తొమ్మిది రెట్లు ఇప్పటికే 2005-19లో కనిపించింది. ఇది ఉష్ణ విస్తరణ కారణంగా సముద్ర మట్టం పెరుగుదల 8-14 సెం.మీ.కు సమానం. వాస్తవానికి, 1.5 డిగ్రీల సెల్సియస్ ఉపరితల వేడెక్కడం అనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పారిస్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉద్గారాలను తగ్గించడం వలన ఈ ప్రభావాలు మరింత తగ్గుతాయి. ఎగువ మహాసముద్రాలలోకి వేడి ప్రవాహం కాకుండా సముద్ర మట్టాలను పెంచే అనేక ఇతర అంశాలు కూడా ఉన్నాయి. 2,000 మీ కంటే తక్కువ లోతైన మహాసముద్రం వేడెక్కడం కూడా ఉంది. ఇది ప్రస్తుత పరిశీలనా వ్యవస్థలో ఇప్పటికీ నమూనా చేయబడలేదు. అలాగే హిమానీనదాలు, ధ్రువ మంచు పలకల నుండి ద్రవీభవన ప్రభావాలు కూడా ఉన్నాయి. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి బలమైన విధాన చర్యతో కూడా, సముద్రాలు వేడెక్కుతూనే ఉంటాయి మరియు ఉపరితల వేడెక్కడం స్థిరీకరించబడిన తర్వాత సముద్ర మట్టాలు బాగా పెరుగుతూనే ఉంటాయని ఇది సూచిస్తుంది, కానీ చాలా తగ్గిన రేటుతో, మిగిలిన మార్పులకు సులభంగా మారవచ్చు . సముద్రపు వేడెక్కడం మరియు సముద్ర మట్టం పెరుగుదల మందగించడంలో గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను ముందుగానే తగ్గించడం మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

## వాళ్లకు నెగిటివ్ సరే ... వీళ్లకు పాజిటివ్ లేదుగా



నెల్లూరు, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు కావొస్తోంది. చాలా నియోజకవర్గాల్లో వైసీపీ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత అయితే స్టార్ట్ అయ్యింది. ఈ రెండేళ్లలో ఏ ఎమ్మెల్యే అయినా చేసిందేమి లేదు. మహా అయితే ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు వారి అక్కౌంట్లోల వేస్తోన్న సంక్షేమ పథకాల డబ్బులే తప్పా కొత్తగా ప్రజలకు ఒరిగిందేమి లేదు. ఈ రెండేళ్లలో జగన్ చేసిన సంక్షేమం వల్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ తిరుగులేని విజయం సాధించింది. అసలు రెండేళ్లలో ఏ నియోజకవర్గంలో కూడా ఒక్కటంటే ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదు. అసలు అభివృద్ధి అన్న పదమే చాలా మందికి తెలియదు. జగన్ ఏదోలా అప్పు తెచ్చి సంక్షేమ పథకాలు నెట్టుకు వస్తున్నారు. మరోవైపు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. చిన్న చిన్న రహదారులు పనులు కూడా పూర్తి చేయలేని స్థితిలో వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నారు.


### వైసీపీ వెర్సస్ టీడీపీ

దీంతో ప్రజల్లో వ్యతిరేకత అయితే ఎక్కువగానే కనిపిస్తోంది. దీనికి తోడు కరోనా కావచ్చు.. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం కావచ్చు.. ఎమ్మెల్యేలు బయటకు రావడం లేదు. చాలా మంది ఎమ్మెల్యేలు బెంగళూరు లేదా హైదరాబాద్‌లోనే కూర్చొంటున్నారు. ఇక రాకరాక వైసీపీ అధికారంలోకి వచ్చిందని ద్వితీయ శ్రేణి నేతల దోపిడీ అయితే ఎక్కువగానే ఉంది. ఇక పార్టీ మారిన వారు కమిషన్లు ఇస్తున్నారన్న కారణంతో పాత నేతలను ఎమ్మెల్యేలు, కీలక నేతలు పక్కన పెట్టేస్తున్నారు. ఈ గ్రూపుల గోలతో కూడా జనాల్లో పార్టీపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. ఇక సీమలో గత ఎన్నికల్లో వైసీపీ వార్ వన్‌సైడ్ చేసేసింది. మొత్తం 52 నియోజకవర్గాల్లో 49 చోట్ల విజయం సాధించింది. అయితే ఇప్పుడు అదే ప్రాంతంలో వైసీపీ ఎమ్మెల్యేలు భూకబ్జాల నుంచి, ఇసుక దోపిడీలు, అక్రమ మైనింగ్ ఇలా అన్నింట్లోనూ దారుణంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ, అసైన్డ్ భూములే కాదు.. పేదల భూములపై కన్నేసి కూడా తక్కువ రేటుకే లాగేసుకుంటోన్న పరిస్థితి సీమలోనే ఎక్కువగా ఉంది. వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఇంత వ్యతిరేకత ఉన్నా కూడా ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నేతలు ఏ మాత్రం క్యాష్ చేసుకోలేకపోతున్నారు. ఎమ్మెల్యేల దందాలు, దౌర్జన్యాలపై ప్రజల్లోకి వచ్చి పోరాటాలు చేస్తే వాళ్లకు ఖచ్చితంగా మంచి మైలేజ్ ఉంటుంది. అయితే ఏపీలో వరుసగా ప్రభుత్వంపై పోరాటాలు చేస్తోన్న టీడీపీ నేతలను అరెస్టు చేసేస్తున్నారు. పైగా వారి బిజినెస్‌లను కూడా టార్గెట్ చేస్తున్నారు. ఎందుకొచ్చిన రిస్క్ అన్న భయమో ఏమోగాని టీడీపీ ఈ వ్యతిరేకతను ఏ మాత్రం క్యాష్ చేసుకోలేకపోతోంది. వైసీపీ ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్నా కూడా టీడీపీ వాళ్లు చావచచ్చి ఊరుకున్నట్టే ఉన్నారు.

## తెలుగుదేశంలో ఘర్ వాపసీ...

గుంటూరు, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)ఆర్ఎస్ఎస్ కనిపెట్టిన పేరు ఘర్ వాపసీ. ఇతర మతాలలో చేరిన వారిని తమ మతంలోకి ఆకట్టుకునేందుకు సొంత ఇంటికి రండి అంటూ ఆప్యాయంగా ఇచ్చే పిలుపు ఇది. ఇది కొంతవరకూ సంఘానికి మేలు చేసింది. ఆర్ఎస్ఎస్ కి అలా ఆదరణ లభించింది. అంతే కాదేదీ రాజకీయాలకు అతీతం అన్నట్లుగా దీన్ని ఇపుడు రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా వాడేసుకుంటున్నాయి. ఘర్ వాపసీ పేరిట తమ పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారిని వెనక్కి రప్పించుకునే ప్రయత్నం అయితే దేశాన ప్రతీ చోటా గట్టిగానే సాగుతోంది. కాంగ్రెస్ నుంచి బీజేపీ దాకా, టీడీపీ నుంచి వైసీపీ దాకా ఈ పిలుపుతో అచ్చమైన రాజకీయాలే చేస్తున్నాయి. ఇపుడు విపక్షంలో చేరి సోలి సొక్కిన టీడీపీ వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం చకోర పక్షిగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీ ఘర్ వాపసీ పిలుపు అందుకుంటోంది. టీడీపీకి పట్టుకొమ్మ ఉత్తరాంధ్రా జిల్లాలు. ఈ జిల్లాల నుంచే పూర్వ వైభవం తీసుకురావాలని టీడీపీ ప్రయాస పడుతోంది. అందుకోసం తమను పార్టీని కాదని వైసీపీలో చేరిన తమ్ముళ్ళను సైకిలెక్కించేందుకు పసుపు పార్టీ విశ్వ ప్రయత్నమే చేస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కీలకమైన నేతలు టీడీపీని వీడి ఫ్యాన్ నీడకు చేరారు. ఎన్నికల ముందు వైసీపీ పవర్ లోకి వస్తుందని తెలిసిన తరువాత నాడే చాలా మంది నేతలు కండువా మార్చారు. ఇలా నేతలు అంతా వెళ్ళిపోవడం వల్ల టీడీపీ బాగా వీక్ అయిపోయింది. ఆ ఫలితాలు అసెంబ్లీ ఎన్నికల నుంచి లోకల్ బాడీ ఎన్నికల దాకా పెను ప్రభావమే చూపించాయి. దాంతో తమ నేతలను వెనక్కి పిలవాలని టీడీపీ గట్టి నిర్ణయమే తీసుకుంది. తమ పార్టీ నుంచి ఎవరు వెళ్ళినా వారు దారి తప్పినట్లేనని టీడీపీ అంటోంది. అలాంటి వారిని తిరిగి పార్టీలోకి తీసుకోవడానికి ఎలాంటి అభ్యంతరమూ లేదని కూడా చెబుతోంది. అధికార వైసీపీలో చేరి ఏ రకమైన పదవులు దక్కక కనీసం గుర్తింపునకు నోచుకోని తమ్ముళ్ళను తాము అక్కున చేర్చుకుంటామని టీడీపీ నేతలు చెబుతున్నారు. వారి కనుక రావాలనుకుంటే మనస్పూర్తిగా ఆహ్వానం పలుకుతామని కూడా చెబుతున్నారు. దీంతో పెద్ద ఎత్తున టీడీపీని వీడి వెళ్ళిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలను ఘర్ వాపసీ ద్వారా తిరిగి పార్టీలోకి తెస్తామని తెలుగుదేశం నేతలు నిబ్బరంగా చెబుతున్నారు. వారికి టీడీపీలో ఉంటేనే గుర్తింపు గౌరవం అని కూడా అంటున్నారు. తెలుగుదేశం పార్టీని చంద్రబాబు ఒక కర్మాగారంగా ఎపుడూ చెబుతారు. తమ పార్టీ నుంచి ఒక నాయకుడు వెళ్ళిపోతే వందమందిని తయారుచేస్తామని కూడా ఆర్భాటంగా అంటారు. కానీ ఇపుడు ఘర్ వాపసీ పిలుపు ఎందుకు ఇవ్వాల్సి వస్తోంది అన్నదే చర్చ. అయితే కాలం మారింది. టీడీపీ కూడా గతంలో మాదిరిగా లేదు. ఒక నాయకుడు తయారు కావాలి అంటే చాలా టైమ్ పడుతుంది. ఎన్నికకూ ఎన్నికలు మధ్య ఉన్న అయిదేళ్ల వ్యవధిలో గట్టి నాయకులు రావడం అంటే కష్టమే. ఇక వైసీపీ టార్గెట్ చేస్తున్న నేపథ్యంలో టీడీపీలో బలమైన నేతలు కూడా జారుతున్న వాతావరణం ఉంది. దాంతో గట్టిగా రెండున్నరేళ్ళు కూడా సమయం లేని వేళ సార్వత్రిక ఎన్నికల కోసం సరంజామా రెడీ చేసుకోవాలంటే పాత నాయకులే బెస్ట్ అని టీడీపీ నిర్ణయానికి వచ్చిందట. పైగా వివిధ సామజిక వర్గాల నాయకులను చేర్చుకుంటే టీడీపీ మళ్ళీ పూర్వస్థితికి వస్తుందని, గెలుపు ఆశలు ఉంటాయని కూడా భావిస్తోందిట. మరి చూడాలి టీడీపీ ఘర్ వాపసీ సక్సెస్ అవుతుందో లేదో.

## పవన్ తగ్గించేసుకుంటున్నారా...?



విజయవాడ, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)పవన్ కల్యాణ్ స్వతహాగా సినిమా నటుడు. ఆయనకు కులం, మతం, ప్రాంతం, వర్ణం, వర్గం తేడా లేకుండా అభిమాన జనం నిండుగా ఉంటారు. నిజానికి రాజకీయ నాయకులందరికంటే కూడా ఆయనకు ఇది ఎంతో అడ్వాంటేజ్. కానీ పవన్ రాజకీయాల్లో మాత్రం పరిధులు, పరిమితులు విధించుకుంటూ తాను కొందరివాడినని అనిపించుకుంటున్నారు. పవన్ కల్యాణ్ 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నారనుకున్నా ఆయన పోయినన్ని పోకడలు వేరేవరూ పోలేదు, దాని వల్లనే పవన్ కల్యాణ్ అందరి వాడు అయి ఉండి కూడా ఎటూ కాకుండా పోయారని విమర్శలు ఉన్నాయి. పవన్ కల్యాణ్ ఎందుకు తనను తాను విశ్వసించి ముందుకు అడుగులు వేయలేకపోతున్నారు అన్నది ఆయన్ని అభిమానించే వారి బాధ. ఆయన కనుక అలా అనుకుంటే ఏపీలో బీజేపీతో పొత్తు కడతారా అన్నది కూడా ప్రశ్న. పవన్ చేగువేరా నుంచి చాతుర్మాస దీక్షల దాకా తన రాజకీయ కథ నడిపించారు. దీంతో ఆయన తూర్పు పడమరలుగా ఉన్న కమ్యూనిస్టులను, కమలం పార్టీని కూడా కలుపుకున్నారు. అలా ఒక సిద్ధాంతం అంటూ లేకుండా మిగిలిపోయారని అంటున్నారు. పవన్ కల్యాణ్ ఏపీ రాజకీయల్లో బిగ్ ఫ్యాక్టర్ అని అనుకున్న వారికి ఆయన తీసుకుంటున్న చర్యలు ఏ మాత్రం మింగుడుపడేలా లేవు అని చెబుతున్నారు. చిరంజీవి పార్టీ పెట్టినపుడు తాను అందరివాడిని అన్నారు. ఆయన టికెట్లు ఒక సామాజిక వర్గానికి ఎక్కువ ఇవ్వడం, ఆయన చుట్టూ ఎక్కువ మంది వారే ఉండడంతో ప్రజారాజ్యం మీద కుల ముద్ర పడింది. దాని వల్ల వచ్చిన చేదు అనుభవాలను దగ్గరుండి చూసిన పవన్ కల్యాణ్ ఇపుడు తానూ అదే దారిలోకి వెళ్ళడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలో మరి. పవన్ కాపులకు జగన్ సర్కార్ అన్యాయం చేసిందని ఈ మధ్యనే హాట్ కామెంట్స్ చేశారు. వారిని బీసీల్లో చేర్చకుండా రిజర్వేషన్లు రానీయకుండా వైసీపీ చేసిందని కూడా అన్నారు. అలా పవన్ కల్యాణ్ అనడం ద్వారా కాపుల నేతగా ఎన్ని మార్కులు కొట్టారో కానీ బీసీలకు జనసేనకు చూరం చేశారు. ఇక ఇపుడు హిందూ అజెండా, జెండా పట్టేసి అచ్చమైన కాషాయధారిగా పవన్ అవతరిస్తున్నారు. ఎన్నికలకు ముందు కర్నూలు పర్యటనలో పవన్ కల్యాణ్ ముస్లింలను ఈ దేశ భక్తులు అన్నారు. వారిని వేరుగా చూడడం తగదు అంటూ బీజేపీ మీద విమర్శలు ఎక్కుపెట్టారు. ఇపుడు దానికి పూర్తి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. అదెలా అంటే హిందువులను అన్యాయం జరుగుతూంటే మాట్లాడకుండా ఉండకూడదా. హిందువుల పేరు ఎత్తితే మతవాదిగా ముద్ర వేస్తారా అంటూ గర్జిస్తున్నారు. నిజానికి అన్ని మతాలు కలగలిపిన దేశం మనది. లౌకిక భావన మన ఆస్తి. పవన్ కల్యాణ్ సినిమాలు కూడా కుల మతాల పట్టింపులు లేకుండా అంతా చూస్తారు, రాజకీయాల్లో కూడా ఆయన ఆ పంథా అమలు చేసి ఉంటే బాగుండేది. కానీ బీజేపీతో పొత్తు పెట్టుకుని ఆ పార్టీ సిద్ధాంతాలతో కొట్టుకుపోతూంటే కొందరివాడిగా మిగిలిపోకతప్పదని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తన విజయావకాశాలను తన అవగాహన రాహిత్యంతో దారుణంగా తగ్గించుకుంటున్నారని కూడా విమర్శలు ఉన్నాయి

## ఆ 30 నియోజకవర్గాల్లో అంచనాలు తప్పాయి

గుంటూరు, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చెప్పడం చాలా కష్టం. నిన్న మనవాడే.. రేపు పగవాడు కావొచ్చు. ఏ నిముషానికి ఏమి జరుగునో.. అనే మాట ఖచ్చితంగా రాజకీయాల్లో ఎంతటి వారికైనా వర్తించకుండా ఉండదు. ఇప్పుడు ఏపీలో ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి కూడా ఇలాంటి అనుభవమే ఎదురవుతోంది. నాయకులను అతిగా నమ్మిన చంద్రబాబు ఆ నమ్మకం అనే సున్నితమైన వ్యవహారాన్ని చెడగొట్టు కున్నారో.. లేక చెడిపోయిందో తెలియదు కానీ.. నమ్మిన తమ్ముళ్లు చేసిన నిర్వాకం ఫలితంగా ఇప్పుడు చాలా నియోజకవర్గాల్లో పార్టీ ఉనికిని మాత్రం ప్రశ్నార్థకం చేసుకున్నారు. ఇలాంటి నియోజకవర్గాలు రాష్ట్ర వ్యాప్తంగా 30కిపైగా ఉన్నాయనేది పరిశీలకుల అంచనా. ఈ నియోజకవర్గాల్లో వ్యక్తులపై ఆధారపడి టీడీపీ నడిచింది. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కన్నా వ్యక్తులు, వారి దూకుడుకు ప్రజలు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు చంద్రబాబు కూడా ఇలాంటి వారిని ప్రోత్సహించారు. ఫలితంగా సదరు నాయకులు పార్టీని వీడినా.. బాబుకు వ్యతిరేకంగా మారినా.. ఆయా నియోజకవర్గాల్లో సైకిల్ తుప్పుపట్టే పరిస్థితి ఏర్పడింది. ఈ తరహా నియోజకవర్గాల్లో ఒకటి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం. టీడీపీ ఆవిర్భావం తర్వాత ఇక్కడ వరుసగా రెండుసార్లు పార్టీ విజయం సాధించింది. ఇద్దరు వేర్వేరు నాయకులు 1983(రామచంద్రరాజు), 1985 (మేడిశెట్టి వరవెంకట రామారావు)లు పార్టీని గెలుపు గుర్రం ఎక్కించారు. ఇక, 1999 నుంచి రామచంద్రాపురం టీడీపీ పరిస్థితి వ్యక్తి రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చింది. దీంతో తోట త్రిమూర్తులు.. పార్టీకి తురుపుముక్కగా మారారు. ఆయన హవా టీడీపీని సైతం నియోజకవర్గంలో శాసించే పరిస్థితికి తీసుకువచ్చింది. కాపు సామాజిక వర్గానికి బలమైన నాయకుడు కావడం, తూర్పులో కాపులకు ప్రాధాన్యం ఉండడం, రాజకీయంగా చంద్రబాబు కాపు ఓటు బ్యాంకుకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో అన్ని కోణాల్లోనూ తోటకు సహకరించారు. ఫలితంగా టీడీపీ కన్నా వ్యక్తిగా తోట ఎదిగారు. ఇది అంతిమంగా పార్టీకి మేలు చేయకపోగా.. ఇప్పుడు తోట త్రిమూర్తులు పార్టీ మారి దాదాపు ఎనిమిది మాసాలు అవుతున్నా.. పార్టీని ఎవరూ పట్టించుకునేపరిస్థితినిలేకుండాచేసేసింది. విచిత్రంఏంటంటే రామచంద్రా పురంలో చంద్రబాబుకు గతంలోనే తోట హ్యాండ్ ఇచ్చినా కూడా మళ్లీ ఆయన్ను నమ్ముకుని నిండా మునిగారు. 2009లో తోట తన సామాజిక వర్గానికి చెందిన నేత చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యంలోకి జంప్ చేయడంతో ఇక్కడ టీడీపీకి సరైన క్యాండెట్ లేని పరిస్థితి. ఆ ఐదేళ్లు ఎవరు అయితే పార్టీని ఎన్నో కష్టాలు ఎదుర్కొని నడిపించారో వారిని కాదని మళ్లీ 2014లో తోట పార్టీలోకి వచ్చిన వెంటనే టీడీపీ సీటు ఇచ్చేశారు. ఇప్పుడు మరోసారి తోట తనదైన స్టైల్లో బాబుకు షాక్ ఇచ్చారు. రాజకీయాల్లో జంపింగులు సహజమే. అయితే, ఒక నాయకుడు పార్టీని వీడితే..వెంటనే సదరు పార్టీని నడిపించేందుకు ద్వితీయ శ్రేణి నాయకులు సిద్ధంగా ఉండడం తెలిసిందే. అదేం చిత్రమోకానీ, రామచంద్రాపురం టీడీపీలో మాత్రం ఇప్పటి వరకు 'నేనున్నాను.. పార్టీని నడిపిస్తాను' అని కానీ, పార్టీ కార్యక్రమాలు భుజాన వేసుకున్న నాయకులు కానీ ఏ ఒక్కరూ కనిపించకపోవడం గమనార్హం. ఉన్న వారంతా తోటకు జై కొడుతున్నవారే. పార్టీలోనే ఉన్నప్పటికీ.. తోట త్రిమూర్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారే. ఈ పరిణామాలతో చంద్రబాబు గడిచిన కొన్నాళ్లుగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపు ఇస్తున్నా.. ఇక్కడ ఏ ఒక్కరూ సదరు కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. దీంతో సైకిల్ దిగేవారే తప్ప.. ఎక్కేవారేరీ.. అని నియోజకవర్గంలో చర్చ నడుస్తోంది. పైగా ఈ నియోజకవర్గంలో ఉన్న ముగ్గురు బలమైన నేతలు మంత్రి చెల్లుబోయిన వేణు, రాజ్యసభ సభ్యుడు పిల్లి బోస్, అమలాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు తోట త్రిమూర్తులు ముగ్గురూ వైసీపీలో ఉండడంతో ఈ ముగ్గురిని తట్టుకునే బలమైన నేతను ఇక్కడ నిలబెట్టడం చంద్రబాబుకు పెను సవాల్ లాంటిదే.

## 23 నుంచి రాజధాని రోజు వారి విచారణ

విజయవాడ, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)మూడు రాజధానుల కాన్సెప్ట్ పూర్తిగా జగన్ ది. దీని మీద అన్ని పేటెంట్ హక్కులూ ఆయనవే. స్క్రిప్ట్ రెడీ చేశారు, అమలుకు అంతా సిద్ధం చేశారు. కానీ సడెన్ గా స్క్రీన్ ప్లే మార్చేశారు చంద్రబాబు. ఆయన అమరావతి రైతుల ద్వారా కోర్టులో కేసులు వేయించారు. ఆ కేసు తెమిలే వరకూ జగన్ తాడేపల్లి నుంచి అడుగు కూడా కదపని పరిస్థితి ఉంది. దాంతో ఏణ్ణర్థంగా మూడు రాజధానుల కథ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. అయితే ఇపుడు ఆ మబ్బులు మెల్లగా తొలగిపోనున్నాయి. మూడు రాజధానుల మీద హై కోర్టు విచారణకు రంగం సిద్ధమవుతోంది. గత ఏడాది చీఫ్ జస్టిస్ జేకే మహేశ్వరి ఈ కేసుని విచారిస్తూండగా సిక్కిం హై కోర్టుకుని బదిలీ మీద వెళ్లారు. దాంతో కొత్తగా వచ్చిన జస్టిస్ గోస్వామి ఈ కేసు మీద పెద్దగా విచారణ జరపలేదు. ఇలా నెలలు గడచిపోయాయి. అయితే ఈ నెల 23 నుంచి ఈ కేసు విచారణకు నోచుకుంటోందని తెలుస్తోంది. ఇందుకోసం ఫుల్ బెంచ్ ని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం కోర్టు తీసుకుంది. ఇక మీదట ప్రతీ రోజూ ఈ కేసు విచారణ జరుగుతుంది. దాంతో వ్యవహారం జోరందుకోనుంది. మూడు రాజధానుల విషయంలో వందలకు పైగా పిటిషన్లు వచ్చి పడ్డాయి. అవి రైతులు, అమరావతి రాజధానిగా కోరుకునేవారు. వివిధ వర్గాలకు చెందిన వారు ఉన్నారు. దాంతో ఈ కేసుని విచారించాలంటే పూర్తి సమయం కేటాయించాలని హై కోర్టు నిర్ణయం తీసుకుంది అంటున్నారు. ఇక మీదట రోజు వారీగా విచారణ జరగనుండడంతో సాధ్యమైనంత తొందరలోనే తీర్పు వచ్చే వీలుంది అంటున్నారు. దాంతో అటు అమరావతి పరిరక్షణ సమితితో పాటు ఇటు వైసీపీ ప్రభుత్వ పెద్దలు కూడా మూడు రాజధానుల మీద తీర్పు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే జగన్ కి విశాఖ వెళ్లాలని ఉంది. పాలనలో పుణ్య కాలం అంతా పోయింది. ఇపుడు మిగిలిన ఏలుబడిలోనైనా తాను అనుకున్నట్లుగా విశాఖ లో ఉంటూ కార్యక్రమాలు చేపట్టాలని అనుకుంటున్నారు. దానికి న్యాయ పరమైన అడ్డంకులు ఉన్నాయి. ఇపుడు రోజూ వారీ విచారణ మూలంగా ఈ మూడు రాజధానుల కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. రాజధానులు ఎన్ని ఉండాలి ఎక్కడ ఉండాలి అన్నది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం కాబట్టి ఈ విషయంలో తమ మాట నెగ్గుతుంది అని వైసీపీ వర్గాలు ధీమాగా ఉన్నాయి. అయితే తాము ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వేలాది భూములు ఇచ్చాం, ఒకటే రాజధాని కాబట్టి అభివృద్ధిలో తామూ భాగం కావచ్చు అని ఆశపడ్డామని రైతులు అంటున్నారు. ఇపుడు తమ నమ్మకం వమ్ము చేశారు కాబట్టి కోర్టు జోక్యం చేసుకుని న్యాయం చేస్తుంది అని రైతులు చెబుతున్నారు. చూడాలి మరి తీర్పు ఎలా వస్తుందో.

## బీహెచ్ఈఎల్ స్వాధీనం చేసుకున్న పినరయి

తిరువనంతపురం, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)కేరళ ఒక్క రాష్ట్రమే కమ్యునిస్టుల ఖాతాలో మిగిలి ఉంది. ఆ ఒక్క రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వామ పక్షాలపై ఉంది. తొలి నుంచి కంచుకోటగా ఉన్న కేరళలో రెండుసార్లు పినరయి విజయన్ ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారు. వరసగా రెండు సార్లు పార్టీని అధికారంలోకి తెచ్చి రికార్డు సృష్టించారు. కానీ పినరయి విజయన్ అధికారంలోకి వచ్చిన తర్వాత వరదలు, కరోనా వంటి విపత్తులతో ఆర్థికంగా రాష్ట్రం అతలాకుతలమవుతుంది. ఇప్పటికీ కరోనా కేరళను వదలలేదు. అత్యధికంగా రోజువారీ నమోదవుతున్న రాష్ట్రాల్లో కేరళ ముందుంది. కేరళలో రోజుకు ఇరవై అయిదు నుంచి ముప్ఫయి వేల కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే శక్తికి మించి పినరయి విజయన్ అప్పులు చేశారు. దాదాపు మూడు లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని నడుపుతున్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. దేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించాలని అధికారంలో ఉన్న బీజేపీ నిర్ణయించిన సంగతి తెలిసిందే. విశాఖలో ఉన్న స్టీల్ ప్లాంట్ ను సయితం ప్రయివేటీకరిస్తున్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వంపైన వ్యతిరేకత వ్యక్తమవుతున్నా ఆ ప్రభావం రాష్ట్ర ప్రభుత్వంపైనా పడుతుంది. ప్రయివేటీకరణను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా విఫలమయిందన్న ఆరోపణలు వచ్చే అవకాశముంది. అందుకే పినరయి విజయన్ ఆ అవకాశం ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. కేరళలో బీహెచ్ఈఎల్ ను ప్రయివేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేరళలోని కాసరగూడ జిల్లాలో బీహెచ్ఈఎల్-ఈఎంఎల్ సంస్థ ఉంది. దీనిని ప్రయివేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే పినరయి విజయన్ మాత్రం దీనిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. ఈసంస్థను 77 కోట్ల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకుంది. రెండేళ్లుగా ఈ సంస్థలో ఉద్యోగులకు బకాయీ పడిన జీతాలను చెల్లించేందుకు మరో 14 కోట్లు కేటాయించింది. దీంతో పినరయి విజయన్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ నిర్ణయం మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా మారాలి.

## యువకుల ఘర్షణ ఒకరి మృతి

గుడివాడ సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)కృష్ణాజిల్లా గుడివాడ రైల్వే స్టేషన్ వద్ద మద్యం మత్తులో ఇద్దరు యువకులు ఘర్షణ పడిన నేపథ్యంలో బత్తుల సాయికుమార్ అనే యువకుడు మృతి చెందాడు. పట్టణానికి చెందిన రాపానీ ఏసు,బత్తుల సాయికుమార్ లు రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి కలిసి మద్యం సేవించారు. చిన్న విషయమే ఇద్దరికీ మాట మాట పెరుగి ఘర్షణ కు దారితీయగా, సాయి కుమార్ పై, ఏసు గొడ్డలితో దాడి చేశాడు. 108 వాహనం ద్వారా సాయికుమార్ ముగ్గురు కూడా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా, పరిస్థితి విషమించడంతో, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం వైద్యులు విజయవాడ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయికుమార్ మెడపై అయినా తీవ్ర గాయం కారణంగా మృతి చెందాడు. కేసు నమోదు చేసిన గుడివాడ టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బ్లాక్ రైస్ కు పెరుగుతున్న డిమాండ్

కర్నూలు, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్) వైట్ రైస్.. ఇప్పుడు వైట్ రైస్ తినేందుకు అందరూ వెనుకాడుతున్నారు. ఎందుకంటే షుగర్ లెవెల్స్ పెరుగుతున్నాయని ఎలాంటి ప్రోటీన్స్ ఉండవు అనేది వారి ఉద్దేశం. చాలామంది వైట్ రైస్ తినడం కూడా మానేశారు అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయితే, ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. సేంద్రీయ పద్ధతుల్లో పండించిన పంటలకు గిరాకీ ఎక్కువవుతోంది. ఈ క్రమంలో బ్లాక్ రైస్ పేరును చాలా మంది జపిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో బ్లాక్ రైస్ సాగు పెరుగుతోంది.బ్లాక్ రైస్.. ప్రస్తుతం ప్రజల నోళ్లలో ఎక్కువగా నానుతున్న పదం.. పోషకాలు సమృద్ధిగా ఉండటం, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం, ఫైబర్, ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉండటంతో చాలామంది ఈ బియ్యాన్ని తినేందుకు ముందుకు వస్తున్నారు. దీంతో సాగుపైన కూడా రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై మక్కువ పెరిగింది. సేంద్రీయ పద్ధతుల్లో పండించిన పంటలకు గిరాకీ పెరిగింది. ఈ క్రమంలో బ్లాక్ రైస్ పేరును చాలా మంది జపిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో బ్లాక్ రైస్ సాగు పెరుగుతోంది. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో బ్లాక్ రైస్ సాగు చేసే రైతుల సంఖ్య పెరుగుతోంది.కర్నూలు జిల్లా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మద్దిలేటి అనే రైతు.. బియ్యంలో ఎన్ని కొత్త రకాలు సాగులోకి వస్తున్నాయో వాటిని సాగు చేయడంలో దిట్ట. బ్లాక్ రైస్, రెడ్ రైస్, చిట్టి ముత్యాలు.. ఇలా కొత్త కొత్త రకాలను సాగు చేస్తుంటారు. ఇందులో బ్లాక్ రైస్ అత్యంత పోషక విలువలు ఉన్న బియ్యం. ప్రతి 100 గ్రాముల నల్ల బియ్యం లో 8.5 గ్రాముల ప్రొటీన్స్, 3.5 గ్రాముల ఐరన్, 4.9 గ్రాముల ఫైబర్ ఉంటుంది.. సహజంగా తెల్లగా ఉండే బియ్యం రకాలను చూసి ఉంటాం.. కానీ, బ్లాక్ రైస్ మాత్రం నల్లగా ఉంటాయి. పూర్వ కాలంలో వీటిని కేవలం చక్రవర్తులు వారి కుటుంబ సభ్యులు మాత్రమే తినడానికి కేటాయించేవారు అని అందరికీ తెలిసిందే. దీంతో వీటికి చక్రవర్తుల బియ్యం అనే పేరు కూడా వచ్చింది.సాధారణ బియ్యము కంటే బ్లాక్ రైస్ దిగుబడి తక్కువగా ఉంటుంది. అయితే, ధర మాత్రం ఎక్కువగా ఉంటుంది. సాధారణ బియ్యం ఎకరాకు 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి వస్తుంది. అదే బ్లాక్ రైస్ అయితే,



10 నుంచి 15 బస్తాలు మాత్రమే వస్తుంది. అయితే, బ్లాక్ రైస్ రకం ధాన్యం పంట బాగా ఎత్తుగా ఎదగడం వల్ల గాలి వీస్తే పడిపోతుంది. అందువల్ల రైతులు ఒకింత వెనకడుగు వేస్తుంటారు. సాధారణ బియ్యం కిలో 40 నుంచి 50 రూపాయల వరకు ఉంటే బ్లాక్ రైస్ మాత్రం కిలో 150 నుండి 180 వరకు పలుకుతోంది. బ్లాక్ రైస్ సాగుకు పెట్టుబడి చాలా తక్కువ. మామూలు బియ్యం ఎకరాకు 28 వేల నుంచి 30 వేల వరకు పెట్టుబడి అవుతుండగా దీనికి మాత్రం 20,000 సరిపోతుంది. మామూలు బియ్యానికి కి క్రిమిసంహారక ఎరువులు రసాయన ఎరువులు మందులు తప్పనిసరి. కానీ బ్లాక్ రైస్ గోవు ఆధారిత జీవామృతం, గోమూత్రం ఆవు పేడ సేంద్రీయ ఎరువులు వినియోగిస్తారు. ఫలితంగా తెగుళ్ల బెడద ఉండదు పురుగుమందుల పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు. సాధారణ వరి పంట 120 రోజుల్లో చేతికి వస్తుందగా బ్లాక్ రైస్ మొత్తం 140 రోజులనుంచి 150 రోజులు పడుతుంది.బ్లాక్ రైస్ తో చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఈ బియ్యంలో ఉండే ఆంకోసైనిన్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసి ఇమ్యూనిటీ పవర్ పెంచుతాయి. బ్లాక్ రేసులో పోషకాల శాతం ఎక్కువగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కేరళ రాష్ట్రంలో ఆయుర్వేద మందు లో ఈ బ్లాక్ రైస్ ను ఉపయోగిస్తారు. మధుమేహం క్యాన్సర్ గుండెజబ్బులను నియంత్రిస్తాయి. అనవసరంగా పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తాయి. అలాగే విటమిన్ బి, ఇ, నియాసిన్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజ విలువలు బ్లాక్ రైస్ లో ఎక్కువగా ఉంటాయి. బ్లాక్ రైస్ లో ఫైబర్ ఎక్కువగా ఉ ండటం వల్ల కణాలను శుభ్రపరుస్తుంది. అధిక రక్తపోటు నుంచి ఉపశమనం పొందవచ్చు. నల్ల బియ్యం లో "యాంతో సైనిలా ".. అనేది ఎక్కువగా ఉ ండటంతో కంటి వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు? ఈ బ్లాక్ రైస్ అనేది కర్నూలు జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండిస్తున్నారు. మహారాష్ట్రలో ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తున్నారు. బ్లాక్ రైస్ లో ప్రభుత్వమే అధికారికంగా ప్రోత్సహించాలంటే ఐదు సార్లు ట్రయల్స్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు 2 ట్రయల్స్ మాత్రమే పూర్తయ్యాయి. అత్యుత్తమైన రిజల్ట్ వచ్చాయని మరో మూడు ట్రయల్స్ పూర్తయితే ప్రభుత్వం ప్రోత్సహిస్తే విప్లవాత్మకమైన మార్పులు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అలాగే, ఈ బ్లాక్ రైస్ సాగులో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయని అధికారులు అంటున్నారు.. బ్లాక్ రైస్ గురించి ఇంకా ప్రజల్లోకి వెళ్లలేదు. దీంతో మార్కెటింగ్ సమస్య ఉంది. వడ్లు బియ్యం అన్నీ నల్లగా ఉండటం ఒక మైనస్ పాయింట్ అని సూచిస్తున్నారు. పైగా ధర కూడా ఎక్కువగా ఉండటం, బ్లాక్ రైస్ ను పట్టే రైస్ మిల్స్ ప్రత్యేకంగా లేకపోవడం కూడా ఇబ్బందికరంగా మారింది. అదే ప్రభుత్వం అధికారికంగా బ్లాక్ రైస్ ను పరిచయం చేస్తే మంచిదని సూచిస్తున్నారు అధికారులు.ప్రస్తుతానికి కర్నూలు జిల్లాలోని నంద్యాల డివిజన్ లో మాత్రమే వంద ఎకరాల వరకు బ్లాక్ రైస్ ప్రయోగాత్మకంగా సాగు అవుతుంది. దీంతోపాటు మరికొంతమంది రైతులు రెడ్ రైస్, చిట్టి ముత్యాలు అనే నూతన వంగడాలు కూడా సాగు సాగుచేస్తున్నారు. మొత్తం మీద బ్లాక్ రేసులో లో పోషక విలువలు అధికంగా ఉండటంతో విప్లవాత్మకమైన మార్పులు వచ్చే అవకాశం ఉంది..

## ఏకాంతంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

తిరుమల సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్) ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలు కరోనా కారణంగా ఏకాంతంగా నిర్వహిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. కరోనా మూడో దశ ప్రభావం పొంచి ఉన్న నేపథ్యంలో ఏకాంతంగా నే శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు అనుసరించే ఈ నిర్ణయమని అన్నారు. సర్వదర్శనం ఆఫ్లైన్ టోకన్లు త్వరలో ఆన్ లైన్ లో ఉంచుతామని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకుంటున్నామని తెలిపారు. ఎస్వీబీసీ సౌజన్యంలో అన్నమయ్య సంకీర్తన పాటల పోటీలు నిర్వహించనున్నాం. ఎస్ వి బి సి లో అదిగో అల్లదిగో ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రోమోను ఈవో జవహర్ రెడ్డి తో కలసి ఆయన విడుదల చేశారు చేశారు.

## పరిసరాల పరిరక్షణ కై ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలి

**నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్**

నెల్లూరు సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్) ప్రస్తుత వాతావరణ పరిస్థితుల రీత్యా, కాలుష్యం నివారణ రీత్యా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని డి ఆర్ ఉత్తం హోటల్ నందు జరిగిన గ్యాబ్ (గ్రీన్ అలైన్స్ బయోటెక్ బయోడిగ్రేడబుల్ అండ్ కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోడిగ్రేడబుల్ కాంపోజిట్ కవర్స్ 30 రోజుల నుంచి 180 రోజుల లోపు భూమిలో కంపోస్ట్ గా కరిగిపోయి ఎరువుగా మారుతాయన్నారు. ప్లాస్టిక్ నివారణకు ఇవి సరి అయిన ప్రత్యామ్నయంగా అభివర్ణించారు. ప్రతి ఒక్కరు వీటిని వాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర కమిషనర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతుగా సహకరిస్తామన్నారు. ప్రజలు కూడా వారు ముందుగా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అమరావతి కృష్ణారెడ్డి, కుడుముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మళ్లీ రంగంలోకి పీకే

విజయవాడ, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)ఇంకా ఎన్నికలకు రెండున్నరేళ్లు మాత్రమే సమయం ఉంది. అధికార వైసీపీ మరోసారి గెలవాలన్న పట్టుదలతో ఉంది. ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశం సందర్భంగా జగన్ తన మనసులోని మాటను మంత్రుల ముందు ఉంచారు. మంత్రి వర్గ సమావేశంలో జగన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ఎన్నికలకు ఇప్పటి నుంచే అందరూ సిద్ధం కావాలని ఆయన మంత్రులకు సూచించిడం చర్చనీయాంశమైంది.ఎన్నికలకు సిద్ధం కావాలంటే ముందస్తు ఎన్నికలకు వెళతారా? లేక ఈ రెండున్నరేళ్లు సమయాన్ని వచ్చే ఎన్నికల కోసం వెచ్చించాలా? అన్న క్లారిటీ మాత్రం రాలేదు. ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత రాకముందే ఎన్నికలకు వెళ్లాలన్న యోచన కూడా జగన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకూ సంక్షేమం తప్ప అభివృద్ధి ఏపీలో ఎక్కడా కనపడదు. ఈ రెండున్నరేళ్లలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నా ఆర్థిక పరిస్థితులు అందుకు అనుకూలించవు.అందుకే వ్యతిరేకత ముదరకముందే ఎన్నికలకు వెళతారా? లేక 2024లోనే ఎన్నికలకు వెళ్లనున్నారా? అన్న స్పష్టత లేకపోయినా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జగన్ మంత్రి వర్గ సమావేశంలో జగన్ సంకేతాలు ఇచ్చారు. అయితే ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే వచ్చే ఏడాది నుంచి పీకే టీం ఏపీలో వైసీపీ కోసం పనిచేస్తుంది. ఈ విషయాన్ని జగన్ మంత్రులకు స్వయంగా చెప్పడంతో పీకే మళ్లీ వ్యూహకర్తగా వ్యవహరిస్తారన్నది తేలిపోయింది.మొత్తం మీద ఎన్నికల మూడ్ లోకి వైసీపీ వెళ్లిపోయిందనే చెప్పాలి. ఈ రెండున్నరేళ్లలో విపక్షాలు ఖచ్చితంగా ఒంటికాలి మీద ప్రభుత్వం మీద పడతాయి. వాటిని అడ్డుకుంటూ ప్రజల్లోకి బలంగా వెళ్లాలన్నది జగన్ ఆలోచన. అందుకే తాను రచ్చబండ కార్యక్రమాన్ని కూడా ప్లాన్ చేసుకుంటున్నారు. విపక్షాలు వచ్చే ఎన్నికల కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టే సమయంలో, అధికార వైసీపీ కూడా ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయిందనే చెప్పాలి.

## విశాఖకు పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ రాక

విశాఖపట్నం సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్) పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ మూడు రోజుల పర్యటన నిమిత్తం మంచి హైదరాబాద్ నుంచి గురువారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ కమిటీలో లోక్సభ సభ్యులు 20మంది, రాజ్యసభ సభ్యులు పదిమంది వచ్చారు. విమానాశ్రయం నుంచి నేరుగా నోవాటెల్ కు చేరుకున్నారు. 17 వ తేదీన నేవల్ డాక్ యార్డ్ , విశాఖ పోర్టును సందర్శించనున్నారు. రాత్రి 7 గంటలకు ది పార్క్ హోటల్ లో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన విందులో పాల్గొని. 18 న ఎండా డలోని దిశ పోలీసు స్టేషన్ను సందర్శించి . అక్కడ మహిళా పోలీసులతో సమావే శమవుతారని తెలిపారు.

## చంద్రబాబు ఇంటిని ముట్టడించిన వైకాపా నేతలు

**అయ్యన్న వ్యాఖ్యలపై మండిపాటు**

**వైకాపా, తేదేపా శ్రేణుల మధ్య తోపులాట**

విజయవాడ సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్) ఒకవైపు ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న. మరో వైపు ఎమ్మెల్యే జోగి రమేష్. వారిద్దరి తోపులాటతో ఉండవల్లిలోని చంద్రబాబు ఇంటి దగ్గర హైటెన్షన్ నెలకొంది.అయ్యన్నపాత్రుడు సీఎం జగన్పై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా చంద్రబాబు ఇంటి దగ్గర నిరసనకు దిగారు వైసీపీ నేతలు. ఎమ్మెల్యే జోగి రమేష్ అక్కడకు వెళ్లా రు. అప్పటికే అక్కడికి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న చేరుకున్నారు. జోగి రమేష్ వెళ్లే సరికి బుద్ధా వెంకన్న వారిని అడ్డుకున్నారు.ఇరు వైపుల పెద్దయెత్తు న కార్యకర్తలు అక్కడి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కరకట్టపై ఉన్న పోలీస్ చెక్పోస్ట్ దగ్గరే వైసీపీ కార్యకర్త లను అడ్డుకున్నారు బుద్ధా వెంకన్న అనుచరులు. ఆ సమయంలో పోలీసు లు వచ్చి అదుపు చేసినా ఎవరూ వినలేదు.జెండా కర్రలతోనూ వైసీపీ, టీడీపీ కార్యకర్తలు కొట్టుకున్నారు. కొందరి షర్టు చిరిగిపోయాయి. బుద్ధా వెంకన్న, జోగి రమేష్ ఇద్దరూ చేతులు పట్టుకుని తోసుకున్నారు. చంద్రబాబు ఇంటి వైపు వెళ్లేందుకు జోగి రమేష్ తీవ్రంగా ప్రయత్నించారు. ఆయన్ను బుద్ధా వెంకన్న అడ్డుకున్నారు. ఆ సమయంలో వారిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

## శ్రీశైలం డ్యాం కు కొనసాగుతున్న వరద నీరు

కర్నూలు సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)శ్రీశైలం డ్యాం కు వరద పోటు కొనసాగుతోంది. నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. ఇన్ ఫ్లో : 2,04,279 క్యూసెక్కులు ఔట్ ఫ్లో : 1,95,881 క్యూసెక్కులు. రెండు పవర్ హౌస్ ల ద్వారా 60వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 884.80 అడుగులు వుంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం : 215 టీఎంసీలు. ప్రస్తుత నీటినిల్వ : 214.3637 టీఎంసీలు. శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉ త్పత్తి కొనసాగుతుంది.

## అప్పన్న భూముల్లో...అందరూ దొంగలే

విశాఖపట్టణం, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)సింహాచలం మహా పుణ్య క్షేత్రం అని మహాకవి ఆధ్యాత్మిక భావనలతో పాట ఒకటి రాశారు. భక్తులు కూడా తన వద్ద ఉన్న సర్వస్వం ఒలిచి స్వామికి అర్పించుకుంటారు. ఎన్నో మొక్కులు తీర్చుకుంటారు. అలాంటి స్వామి వారి ఆలయానికి విజయనగరం రాజులు ధర్మకర్తలుగా ఉంటూ వేలాది ఎకరాల భూములు కైంకర్యాల కోసం గతంలో ఇచ్చారు, దాతలు కూడా అలాగే వితరణ చేశారు. అయితే వాటికి అప్పట్లో రికార్డులు సరిగ్గా లేక చాలా భూములు ఆక్రమణకు గురి అయ్యాయి. దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చాక కూడా భూములు ఆక్రమణలకు గురి కావడం ఆశ్చర్యంగానే ఉంది. అప్పన్న భూములు మటుమాయం అయ్యాయని అధికార వైసీపీనే కాదు, విపక్ష టీడీపీ కూడా అంటోంది. ఏకంగా మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ హోదాలో ఉన్న అశోక్ గజపతిరాజు కూడా సింహాచలం భూముల మీద అధికార పార్టీ కన్ను పడిందని చెబుతున్నారు.అప్పన భూములు ఎన్ని వేల ఎకరాలు ఉ న్నాయో ఈ రోజుకూ సరైన లెక్క లేదు. పదహారు వందల ఎకరాలు అంటారు. అది కాస్తా పదకొండు వందల ఎకరాల దాకా రికార్డులలో ఉందని అంటారు. మరి ఇందులో నుంచి 846 ఎకరాల భూములు మాయం కావడం అంటే ఎవరి పుణ్యమని ఆస్తిక జనుల నుంచే కాదు బాధ్యత ఉన్న పౌరుల నుంచి కూడా వస్తుంది. వైసీపీ టీడీపీ పెద్దలు ఈ రోజుకూ నిజాలు చెప్పకుండా ఒకరి మీద మరొకరు ఆరోపణలు చేసుకుంటూ మీరు దోషి అంటే మీరు దొంగ అని తిట్టుకుంటూనే కాలక్షేపం చేస్తున్నారు. ఇందులో ఫక్తు రాజకీయమే తప్ప సింహాచలం భూముల పరిరక్షణ అన్నది ఉందా అంటున్నారు. అశోక్ మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ గా ఉండగానే వందలాది ఎకరాలు మాయం అయ్యాయి కాబట్టి బాధ్యుడు ఆయనే అని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపిస్తున్నారు. మరి చేతిలో అధికారం ఉంది కదా మీరే అసలైన దోషులను బయటపెట్టండి అంటున్నాయి ఇతర విపక్షాలు, ప్రజా సంఘాలు.సింహాచలం భూములకు కాళ్ళూ చేతులు లేవు. కబ్జాదారులే వాటిని కాటేస్తారు. అలా కనుక చూసుకుంటే ఎవరు అధికారంలో ఉంటే వారికి చెందిన మనుషులే భూములను చాప చుట్టేశారు అన్నది స్థానికుల మాటగా ఉంది. ఇక్కడ ఎవరూ పతిత్తులు కారు, ఎవరికీ పాప భీతి కూడా లేదు. అవకాశమే వారిని అలా ప్రేరేపిస్తోంది అని అంటున్నారు. ఒకప్పుడు అప్పన్న భూములు ఎక్కడో దూరంగా ఉండేవి. కానీ ఇపుడు నగరం విస్తరించింది. దాంతో నడిబొడ్డుకు వచ్చేశాయి. పైగా భూముల ధరలు కూడా ఒక్కసారిగా పెరిగిపోవడంతో సెంటీమీటర్ స్థలం కూడా కబ్జాకు గురి అవుతోంది. మరి సింహాచలం కొండ చుట్టూతా విశాలంగా పరచుకున్న బంగారం లాంటి అప్పన్న భూములను ఊరకే వదిలేయగలరా. అందుకే అందరూ కలిసే కబ్జా చేశారని అంటున్నారు.ఇక్కడ వైసీపీ ప్రభుత్వానిదీ, మాన్సాస్ ట్రస్ట్ దీ ఒక్కటే మాట. అప్పన్న భూములు కాపాడాలని, దోషులకు కఠిన శిక్ష పడాలని, ఆ విషయంలో విజయసాయిరెడ్డి, అశోక్ ఒకే మాట మీద ఉన్నారు. కానీ ఈ ఇద్దరు నాయకులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. అశోక్ ను అధర్మకర్తని విజయసాయిరెడ్డి అంటే జైలుకెళ్ళొచ్చి బెయిల్ మీద ఉన్న వారు కూడా నీతులు చెబుతున్నారు అంటూ అశోక్ సెటైర్లు వేస్తున్నారు. చూడబోతే సింహాచలం భూముల వ్యవహారం పూర్తిగా రాజకీయ విమర్శలకే పరిమితం అవుతోంది. ఎందరో దాతలు ఇచ్చిన భూములను కాపాడల్సిన ధర్మకర్తలే చేతులెత్తేస్తే మరిన్ని కబ్జాలతో అప్పన్న ఆలయం చిక్కిపోక తప్పదని భక్తులు అంటున్నారు. నాడు టీడీపీ వెనక ఉన్న శక్తులు నేడు వైసీపీ వెనక ఉన్నాయి. అందువల్ల దోషులు తప్పించుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా కామందులే తెర వెనక ఉన్న అసలు దోషులు అంటున్నారు. మరి వారికి అండదండలుగా ఉన్న రాజకీయ కామందుల సంగతేంటి. అందువల్ల ఈ రోజుకైనా చిత్తశుద్ధితో అప్పన్న భూములను పరిరక్షిస్తేనే ప్రజలు మెచ్చుకుంటారు తప్ప ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటే హర్షించరు అన్నదే నిజం.

## జక్కంపూడి కుటుంబం జోలికి వస్తే తోకలు కత్తిరిస్తాం




**ఒకసారి ఎంపీగానే మిగిలిపోతారు**

**ఏడు నియోజకవర్గాల అభివృద్ధిపై ఎంపీ దృష్టిసారించాలి**

**రాజమహేంద్రవరం ఎస్సీ ఎస్టీ నాయకులు హెచ్చరిక**

రాజమహేంద్రవరం సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్) పార్టీ ఆవిర్భావం నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి వెన్నంటి అండగా ఉండి, ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జండాను భుజాలపై మోసిన జక్కంపూడి కుటుంబంపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మాసా రామ్ జోగ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి పార్టీ ని అధికారంలోకి తీసుకువస్తే, సింగిల్ మెన్ ఆర్మీగా పార్టీలోకి వచ్చి పార్టీకి నష్టం కలిగించే ఈ విధంగా ప్రవర్తిస్తే సహించేది లేదని అన్నారు. కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకు వస్తే ఎన్నికల కు ముందు పార్టీ లోకి వచ్చిన ఎంపీ దాన్ని ప్రతిఫలం అనుభవిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చరిష్మాతో నెగ్గిన ఎంపీ రాజమహేంద్రవరం పార్లమెంటు అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. గత రెండున్నర సంవత్సరాల కాలంగా రాజానగరం నియోజవర్గం అని రంగంలో అభివృద్ధి సాదించిందని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు, రోడ్లు,గ్రామ సచివాలయాలు , గ్రామాలలో ఇతర మౌలిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. ఆచరణ సాధ్యం కాని 45 కార్యక్రమాలను అమలు చేస్తామని ఎంపీ హామీలు ఇస్తున్నారని విమర్శించారు. 10 సంవత్సరాల కాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి పార్టీ కోసం పని చేశారని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న వారిని తొక్కిపెట్టి కొత్త వారిని వారి నెత్తి మీద కూర్చోబెడితే సహించేది లేదని అన్నారు. బర్రె కొండబాబు అతని కుమారుడు అబ్బా కొడుకులు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.తండ్రి ఒక పార్టీ అయితే కొడుకు మరో పార్టీ అని అన్నారు. కుమారుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రతిరోజు తిడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాళ్లు కొట్టుకునే బర్రె కొండబాబు ని తీసుకువచ్చి దివంగత నేత మాజీమంత్రి శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు ఇచ్చారని తెలిపారు. ఈరోజు తెల్ల బట్టలు వేసుకుని కార్లో తిరుగుతున్నారు అంటే అది జక్కంపూడి కుటుంబం చలవే అని గుర్తించాలని అన్నారు. తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లు నానుడి వలే బర్రే కొండబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. మేలు చేసిన వ్యక్తి పై విశ్వాసం ఉండాలని పేర్కొన్నారు. జక్కంపూడి కుటుంబంపై ఆరోపణలు చేస్తే తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జె.కే అరుణ మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ బట్టల పై వేసుకునే శ్రద్ధ రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి పై లేదని విమర్శించారు.

## టీటీడీ నూతన పాలక మండలి సభ్యులుగా ఎమ్మెల్యే కిలివేటి

నెల్లూరు సెప్టెంబర్ 16 తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులుగా నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య నియమితులయ్యారు. టిటిడి నూతన పాలకవర్గ సభ్యులుగా సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఎన్నిక కావడంతో జిల్లా వైకాపా నాయకులు ఆయనకు హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని స్థానిక ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పూల బొకేలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాది దేవుని సన్నిధిలో స్వామివారి భక్తులకు సేవలు అందించే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావించాల్సి ఉందన్నారు. దేవాది దేవుడు శ్రీవేంకటేశ్వరుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాజకీయంగా మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయడైరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి మరియు సన్నపరెడ్డి సుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధన సమీక్ష సమావేశం

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి రాక**

నెల్లూరు సెప్టెంబర్ 16ఎస్సీ వర్గీకరణ సాధన సమీక్ష సమావేశం స్థానిక అంబేద్కర్ భవన్ నందు శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించబ డుతుందని, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మందా పెంచలయ్య మాదిగ పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మరో అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ సారథ్యంలో ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా రాష్ట్ర, జిల్లాస్థాయి ఉ ద్యమాలు ఎన్నో చేసుకున్నామని గుర్తు చేశారు. అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ ఆఖరి ఘట్టం లో భాగంగా జిల్లాలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుం దన్నారు. సుప్రీంకోర్టు లో జరుగుతున్న ఎస్సీ రిజర్వేషన్ల ఖరారు లో భాగంగా కచ్చితంగా ఎస్సీ రిజర్వేషన్ సాధించుకునే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల మాదిగ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురు పార్టీ బ్రహ్మయ్య మాదిగ రానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బెల్లంకొండ గోపి, సిటీ నాయకులు తాటిపర్తి రాజా, రూరల్ మండల నాయకులు సగిలి అమర్నాథ్ , లేబూరు వెంకటేశ్వర్లు, చింతగుంట సాయి, గంపాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఎంపీటీసీ కౌంటింగ్ కు ఏర్పాట్లు

**- 2021 కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు**

కర్నూలు, సెప్టెంబర్ 17 జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు – 2021 కౌంటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో ముందస్తుగా అధికారులతో సమీక్ష నిర్వహించి కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ మరియు రైతు భరోసా) రామ సుందర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ (హౌసింగ్) నారపురెడ్డి మౌర్య, జాయింట్ కలెక్టర్ ఆసరా మరియు సంక్షేమం) శ్రీనివాసులు, జెడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు – 2021 కౌంటింగ్ తేదీని ఎన్నికల కమిషన్ ఎప్పుడు ప్రకటించినా నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు . జిల్లాలో 44 మండలాలకు సంబంధించిన 1785 పోలింగ్ స్టేషన్లకు కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉందన్నారు ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆత్మకూరు, డోన్, ఆవుకు, కర్నూలు, నందికొట్కూర్, నంద్యాల, ఆళ్లగడ్డ పట్టణాలలోని 16 ఇన్స్టిట్యూషన్స్లో కౌంటింగ్ జరగనుందన్నారు..కౌంటింగ్ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తని విధంగా ఏర్పాట్లు చేయాలని ఆర్వో, ఏ ఆర్వో ల ను ఆదేశించారు.. కౌంటింగ్ ఏజెంట్లు నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు.కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ లను నియామకం సంబంధించి వెంటనే ఆర్డర్స్ ఇవ్వాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ఎన్ ఐ సి అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ , మెష్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.. అవసరమైన టేబుల్స్ సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియపై రేపు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు..విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయమూ లేకుండా ముందుగానే అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం ఎంపీడీఓ లు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లపై సమీక్షించారు

# పాఠ్యపుస్తకాల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**ప్రకటనలకే పరిమితం అయిన జగన్ ప్రభుత్వం**

**పి డి ఎస్ యు**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17, ( విభారె) పట్టణంలో జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాల్లోని వెంటనే పంపిణీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) తాలూక అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు, పట్టణ అధ్యక్షుడు సమీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పట్టణంలో రెవెన్యూ కార్యాలయం లో ఎంఆర్ఓ జయన్న గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రామకృష్ణ, సమీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ ఆది దశలోనే ఆచరణకు నొచకోవడం వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం జగన్ రెడ్డి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అద్దాలమేడ లాగా తయారు చేస్తానని ప్రకటనలకే పరిమితం అయితే జిల్లాలో నాడు నేడు పనులలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. జగనన్న కిట్టు ఇప్పటికే చాలా మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నాడు నేడు అవినీతిపై సిబిసిఐడి తో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్53,54 లో ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కావున పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలను వెంటనే విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు నరసింహ రెడ్డి,జావీద్, భీమా, అశోక్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**సబియా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**దేశం లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టలి**

**అత్యాచారం చేసిన నిందితులను వెంటనే ఉరి శిక్ష వేయాలి**

కౌతాళం సెప్టెంబర్ 17, ( విభారె) భారతదేశంలో మహిళలకు భద్రత కరువైందని రోజురోజుకు పెరుగుతున్న మహిళల పై అత్యాచారాలు ఘోరాలు జరుగుతున్న కేంద్రం ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా ఏమీ పట్టనట్టు చూస్తూ ఉండటం హేయమైన చర్య అని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అవాజ్ కమిటీ అధ్యక్షులు సుభన్ పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన సబియా పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని లేదా ఉరిశిక్ష వేయాలని శుక్రవారం కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భారీగా నిరసనలు అనంతరం మానవహారం నిర్వహించారు. భారతదేశంలో మహిళలు ,చిన్నపిల్లలు అత్యాచారానికి గురవుతున్న,కేంద్ర ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సిగ్గుచేటని మహిళలపై భద్రత రక్షణ కరువైందని పోలీస్ గా పని చేస్తున్న సబియపై అత్యాచారం చేసిన రక్షణ శాఖలు రక్షణ లేకపోవడం సిగ్గుచేటన్నారు. పూర్తిగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అత్యాచారం చేసిన నిందితులను వెంటనే ఉరిశిక్ష వేయాలని మహిళలపై జరుగుతున్న అత్యాచారలను అరికట్టాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. ఆవాజ్ కమిటీ ద్వారా అందరూ ఐకమత్యంగా గళం విప్పి వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి సబియపై చేసిన అత్యాచారం చేసి ముక్కలు గా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అవాజ్ కమిటీ ద్వారా డిమాండ్ చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న సుభాన్, ఖాన్, గౌస్ మొద్దీన్, ఖాజా, యశర్ బాష అవాజ్ కమిటీ సభ్యులు, హుస్సేన్ వల్లి మొహమ్మద్ మరియు గా ముస్లిం సోదరులు భారీగా తరలివచ్చారు.

# వినాయక నిమజ్జన వేడుకలను సామరస్యంగా జరుపుకోవాలి


**కులమతాలకతీతంగా భక్తిభావంతో జరుపుకుందాం**

**నేషనల్ ఉమెన్స్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ బాషా**

కర్నూలు సెప్టెంబర్ 17, ( విభారె) శనివారం నిర్వహించే వినాయక నిమజ్జనం వేడుకలను కులమతాలకు అతీతంగా భక్తి భావం సామరస్యంతో జరుపుకోవాలని నేషనల్ ఉమెన్స్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ బాషా అన్నారు. కరోనా మహమ్మారి ఇంకా తగ్గలేదని అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటూ ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి ఈ నిమజ్జన కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఊరేగింపు సమయంలో కూడా యువత అల్లర్లకు పాల్పడ కుండా సోదరభావంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం వేడుకలను ఏ విధంగా జరుపు జరుపుకుంటున్నాము అదే విధంగా ఈ సంవత్సరం కూడా జరుపుకొని కర్నూలు మతసామరస్యానికి వేదిక అని నిరూపించాలి అని అన్నారు. నిమజ్జన సమయంలో కూడా ఎంతో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రజల గుంపులు గుంపులుగా ఒకే చోట ఉండకుండా సామాజిక దూరం పాటిస్తూ ఈ వేడుకలను తిలకించాలని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరుపుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనోత్సవ వేడుకలను ఎంత సామరస్యంగా చెప్పుకుంటే అంత మేలు చేకూరుతుందని అన్నారు.

నిమజ్జనం జరుగుతున్న వినాయక ఘాట్ వద్ద కూడా యువకులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వినాయకులను ఊరేగించే సందర్భంలో కూడా పోట్లాటలకు తావివ్వకుండా సామరస్యంతో ముందుకు సాగాలని అన్నారు. వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సోదర భావంతో జరుపుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# పోస్ట్‌కోవిడ్ సమస్య మీ జ్ఞాపకశక్తిని నాశనం చేస్తుంది; జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం



కోవిడ్ సంక్రమణ తర్వాత ప్రజలకు అనేక రకాల ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిలో ప్రధానమైనవి నాడీ సంబంధిత సమస్యలు. మీరు కోవిడ్ ప్రారంభమైన తర్వాత జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఏకాగ్రత కోల్పోవడం లేదా గందరగోళాన్ని అనుభవిస్తే, కోవిడ్ సంక్రమణ తర్వాత ఇది నాడీ సంబంధిత లక్షణంగా పరిగణించబడుతుంది. బెస్ట్ ఎస్‌యూవీని సొంతం చేసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి కోవిడ్ మహమ్మారి ప్రారంభ నెలల్లో, కోవిడ్ ఊపిరితిత్తులు మరియు ప్రసరణ వ్యవస్థకు పెద్ద నష్టం కలిగించిందని భావించారు. వైరస్ యొక్క తదుపరి అధ్యయనం తరువాత ఇది నాడీ సంబంధిత రుగ్మతలకు కారణమవుతుందని వెల్లడించింది. కోవిడ్‌తో ఆసుపత్రిలో ఉన్న కొంతమంది మానసిక రుగ్మతలను కూడా అనుభవిస్తారు. ఇది ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమి మరియు విశ్రాంతికి కూడా దారితీస్తుంది. కొంతమంది సంక్రమణ నుండి పూర్తిగా కోలుకున్న కొన్ని నెలల తర్వాత అభిజ్ఞా బలహీనతను అనుభవిస్తారు. కోవిడ్ మెదడును ఎలా ప్రభావితం చేస్తుందో మరియు పోస్ట్ కోవిడ్ న్యూరోలాజికల్ సమస్యలతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవడానికి ఈ కథనాన్ని చదవండి. మెదడుపై కోవిడ్ యొక్క మొత్తం ప్రభావం మెదడుపై కోవిడ్ యొక్క మొత్తం ప్రభావం కోవిడ్ మెదడును నేరుగా ప్రభావితం చేస్తుంది, దీనివల్ల మెదడువాపు (మెదడు వాపు) వస్తుంది. ఇది రోగిపై వినాశకరమైన ప్రభావాలను కలిగిస్తుంది. ఇది ఏ వయసు వారికైనా స్ట్రోక్‌కి దారితీస్తుంది. అదనంగా, ఇది మంట మరియు పరోక్ష నాడీ సంబంధిత నష్టాన్ని కలిగిస్తుంది. కోవిడ్ ఉన్న చాలా మంది రోగులు స్ట్రోక్‌లను అనుభవించినట్లు కనుగొనబడింది. మునుపటి అనారోగ్యాలతో 65 ఏళ్లు పైబడిన వ్యక్తులు ఎక్కువ ప్రమాదం కలిగి ఉంటారు. కానీ ఇప్పుడు, కోవిడ్‌తో లేదా లేకుండా, యువతకు కూడా స్ట్రోక్ వచ్చే అవకాశం ఏడు రెట్లు ఎక్కువగా ఉందని ఆధారాలు సూచిస్తున్నాయి. మనం ఇంకెంత కాలం మాస్కులు ధరించాలి? నీతి ఆయోగ సభ్యులు ఏం చెబుతున్నారు? ఇంకెంత కాలం మాస్కులు ధరించాలి? నీతి ఆయోగ సభ్యులు ఏం చెబుతున్నారు? మెదడుపై కోవిడ్ యొక్క స్వల్పకాలిక ప్రభావం మెదడుపై కోవిడ్ యొక్క స్వల్పకాలిక ప్రభావం ఎన్సెఫాలిటిస్ – అభిజ్ఞా మరియు ఇతర మెదడు చర్యలతో తాత్కాలిక లేదా శాశ్వత సమస్యలను కలిగిస్తుంది. తీవ్రమైన ఇస్కీమిక్ బ్రెయిన్ స్ట్రోక్ – ఇప్పటికే ఉన్న వ్యాధులతో అన్ని వయసుల కోవిడ్ రోగులలో కనిపిస్తుంది గిల్లిన్ బర్రె సిండ్రోమ్ (ఊహ) – కోవిడ్ ఒక వైరల్ ఇన్ఫెక్షన్. ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ తర్వాత ఊహ సంభవించినట్లు గమనించబడింది. కోవిడ్ వ్యాధి తర్వాత మూత్రపిండాల వ్యాధి ప్రమాదం...కోవిడ్ వ్యాధి తర్వాత మూత్రపిండాల వ్యాధి ప్రమాదం... మెదడుపై కోవిడ్ యొక్క దీర్ఘకాలిక ప్రభావం మెదడుపై కోవిడ్ యొక్క దీర్ఘకాలిక ప్రభావం కోవిడ్ 19 ఇన్ఫెక్షన్ ఉన్న రోగులలో 4 నుండి 7 నెలల వరకు ఉండే అభిజ్ఞా బలహీనత గమనించబడింది. నాడీ వ్యవస్థపై కోవిడ్ యొక్క దీర్ఘకాలిక ప్రభావాన్ని గుర్తించడానికి ప్రస్తుతం చాలా పరిశోధన అవసరం. సంక్రమణ సమయంలో అభిజ్ఞా బలహీనత లక్షణాలు లేనప్పటికీ, కోవిడ్ రోగులు కోలుకున్న 6 నెలల తర్వాత ఈ లక్షణాలను చూపుతారని ఇటాలియన్ అధ్యయనం వెల్లడించింది. అదనంగా, రోగులకు మెదడు పొగమంచు మరియు ప్రజలు ఇంకా అనుభవించని కొన్ని దీర్ఘకాలిక తలనొప్పి ఉన్నట్లు నివేదించబడింది. ఈ సమస్య ఉన్న వ్యక్తులు కరోనా మూడవ వేవ్ కి ఎక్కువ ప్రమాదం కలిగి ఉంటారు... జాగ్రత్త!ఈ సమస్య ఉన్న వ్యక్తులు కరోనా మూడవ వేవ్ కి ఎక్కువ ప్రమాదం కలిగి ఉంటారు... జాగ్రత్త! కోవిడ్ యొక్క న్యూరోలాజికల్ లక్షణాలు కోవిడ్ యొక్క న్యూరోలాజికల్ లక్షణాలు అలసట, జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఏకాగ్రత లేకపోవడం లేదా నిద్ర సమస్యలు, కండరాల నొప్పులు లేదా తలనొప్పి, వాసన లేదా రుచి కోల్పోవడం, డిప్రెషన్ లేదా ఆందోళన, నిరంతర మైకము మరియు శారీరక లేదా మానసిక కార్యకలాపాల తర్వాత అలసట వంటివన్నీ కోవిడ్ యొక్క నరాల లక్షణాలుగా పరిగణించవచ్చు. లక్షణాలతో వ్యవహరించడానికి ఏమి చేయాలి లక్షణాలతో వ్యవహరించడానికి ఏమి చేయాలి పోస్ట్‌కోవిడ్ న్యూరోలాజికల్ డిజార్డర్‌లను తగ్గించడానికి, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మీరు చేయగలిగినదంతా చేయాలి. మీ దీర్ఘకాలిక కోవిడ్ లక్షణాలన్నింటినీ పరిష్కరించడానికి మరియు వేగంగా కోలుకోవడానికి శారీరక మరియు మానసిక శిక్షణ అవసరం. అదే సమయంలో, సరైన పోషకాహారం అవసరం. వీటిని ఆచరించండి వీటిని ఆచరించండి × మీ వైద్యుడిని సంప్రదించండి మరియు దృష్టి మరియు ఏకాగ్రతను మెరుగుపరచడానికి యోగా మరియు ధ్యానాన్ని ప్రయత్నించండి. × మిమ్మల్ని కలవరపరిచే విషయాలను గుర్తించడంపై మీ మనస్సుపై ఎక్కువ దృష్టి పెట్టండి × మంచి పోషకమైన ఆహారాన్ని తినండి మరియు చురుకుగా ఉండండి × ప్రభావవంతమైన మెదడు వ్యాయామాలను ప్రాక్టీస్ చేయండి మద్యం మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

## రోహిత్‌ను తొలగించి.. రాహుల్, పంత్‌కు అవకాశం ఇవ్వమన్న కోహ్లి!?

టీమిండియా సారథి విరాట్ కోహ్లి టీ20 కెప్టెన్సీకి వీడ్కోలు పలుకుతూ తీసుకున్న అనూహ్య నిర్ణయం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టీ20 వరల్డ్‌కప్ ముగిసిన తర్వాత ఈ నిర్ణయాన్ని ప్రకటించి ఉంటే బాగుండేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు.. పరిమిత ఓవర్ల క్రికెట్ మొత్తానికి కాకుండా వన్డేను మినహాయించి.. కేవలం పొట్టి ఫార్మాట్ సారథ్య బాధ్యతల నుంచి మాత్రమే తప్పుకోవడం ఆసక్తికరంగా మారింది. ఐసీసీ మెగా ఈవెంట్లైన చాంపియన్స్ ట్రోఫీ-2017, వన్డే వరల్డ్ కప్-2019(సెమీస్‌లోనే తిరుగుముఖం), వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్-2021 సాధించడంలో కోహ్లి సేన విఫలం కావడం ఈ సందర్భంగా చర్చకు వస్తోంది. ఇక ఐపీఎల్‌లో ఆర్సీబీకి నేతృత్వం వహిస్తున్న కోహ్లి.. ఇంతవరకు టైటిల్ సాధించలేకపోవడంపై విమర్శలు కూడా టీ20 కెప్టెన్సీపై ప్రభావం చూపిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా... కోహ్లి తన నిర్ణయం ప్రకటించిన నేపథ్యంలో తదుపరి టీ20 కెప్టెన్ ఎవరా అన్న అంశం ఆసక్తికరంగా మారింది.

# చరణ్ - శంకర్ మూవీ కాన్సెప్ట్ ఇదేనా?




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా పై అంచనాలు కేవలం తెలుగు ప్రేక్షకుల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా ఉన్నాయి. శంకర్ సినిమా అంటే పాన్ ఇండియా మూవీ అంటూ ముందు నుండే ఒక అభిప్రాయం ఉంది. అందుకే ఈ సినిమా ఖచ్చితంగా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ అభిమానులు మరియు సినీ ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జెంటిల్మాన్ నుండి మొన్నటి 2.ఓ సినిమా వరకు కూడా ప్రతి సినిమా లో కూడా ఒక సామాజిక విషయాన్ని చూపిస్తూ జనాల్లో అవగాహణ తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న శంకర్ ఈ సినిమాలో ఏం చెప్పబోతున్నాడు అనేది అందరికి సస్పెన్స్ గా ఉంది. ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కార్పోరేట్ సంస్థలు ఎలా భారతీయ చట్టాలను అడ్డు పెట్టుకుని కోట్లు దండుకుంటున్నాయి అనేది చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. చట్ట ప్రకారం సంపాదించేందుకు ప్రయత్నిస్తే ఖచ్చితంగా కోట్లు సంపాదించలేరు.. అక్రమ మార్గంలోనే సంపాదించాలని భావించే వారికి బుద్ది చెప్పే పాత్రలో రామ్ చరణ్ కనిపిస్తాడని అంటున్నారు. రామ్ చరణ్ ను ఈ సినిమా లో శంకర్ కలెక్టర్ గా చూపిస్తాడని కొందరు భావిస్తున్నారు. అయితే మేకర్స్ నుండి ఇప్పటి వరకు ఎలాంటి అప్ డేట్ అయితే లేదు. భారీ అంచనాల నడుమ రూపొందబోతున్న ఈ సినిమా ను దిల్ రాజు నిర్మించబోతున్నాడు. ఈ సినిమా దిల్ రాజు నిర్మాణ సంస్థలో 50వ సినిమా గా రూపొందుతుంది. అందుకే ఈ సినిమాను ఖచ్చితంగా ప్రతిష్టాత్మకంగా దిల్ రాజు తీసుకుని నిర్మించడం జరుగుతుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో హీరోయిన్ గా కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. ఇటీవల జరిగిన సినిమా ప్రారంభోత్సవం మరియు ఫొటో షూట్ కే ఏకంగా కోటి రూపాయలను ఖర్చు చేశారని వార్తలు వస్తున్నాయి. రామ్ చరణ్ ఆర్ ఆర్ ఆర్ సినిమా తో ఖచ్చితంగా బాలీవుడ్ స్టార్ హీరోల సరసన చేరి పాన్ ఇండియా స్టార్ గా మారడం ఖాయం. కనుక శంకర్ సినిమా కూడా చరణ్ కు మరింత క్రేజ్ ను తీసుకు వస్తుందనే నమ్మకంను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. రామ్ చరణ్ మరియు శంకర్ ల కాంబో మూవీకి 'విశ్వంభర' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కాని ఈ టైటిల్ అన్ని భాషలకు సూట్ అయ్యేలా లేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఆలోచనలో పడ్డారని అంటున్నారు. 2023 లో ఈ సినిమాను విడుదల చేస్తారనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# సీనియర్ హీరోయిన్ రాధ రీ ఎంట్రీ ఇస్తుందా?



తెలుగు తెరపై అందాల సందడి చేసిన నిన్నటితరం కథానాయికలలో రాధ ఒకరు. చక్కని కనుముక్కుతీరుతో అందమైన అభినయాన్ని పలికించడంలోను .. డాన్స్ చేయడంలోను రాధ తన ప్రత్యేకతను చాటుకున్నారు. 1980లలో స్టార్ హీరోయిన్స్ రేసులో విజయశాంతి తరువాత వినిపించిన పేరు రాధ. అప్పటి స్టార్ హీరోలందరితో ఆమె జట్టుకట్టినప్పటికీ ఎక్కువ సినిమాలు చేసింది మాత్రం చిరంజీవితోననే చెప్పాలి. అలాంటి రాధను గురించి 'పరుచూరి పలుకులు' కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ ప్రస్తావించారు."రాధ గారి గురించి చెప్పాలంటే .. 'చండశాసనుడు' సినిమాను గురించి మాట్లాడాలి. 'అనురాగదేవత' సినిమా సమయంలో మంచి కథ ఏదైనా ఉంటే చెప్పమని అన్నగారు అడిగితే నేను 'చండశాసనుడు' కథ రాసుకుని వెళ్లాను. ఆ కథ వినగానే ఆయనకి బాగా నచ్చేసింది. 'పరుచూరి బ్రదర్స్' అనే పేరు సెట్ అయిన తరువాత తెరపై నా పేరు మాత్రమే పడిన ఒకే ఒక్క సినిమా ఇది. అప్పుడు మా అన్నయ్యకి సెలవు దొరక్కపోవడం వలన ఆయన ఈ సినిమాకి పనిచేయలేకపోయాడు. అందువలన అన్నగారు నా ఒక్కడి పేరే వేశారు. ఈ సినిమాలో రాధాగారు .. అన్నగారి సరసన హీరోయిన్ గా పరిచయమయ్యారు. చిరంజీవితో సమానంగా ఆమె డాన్స్ చేసేవారు. అభ్యంతరకర సన్నివేశాలు చేయవలసి వచ్చినప్పుడు .. అలాంటి డైలాగ్స్ చెప్పవలసి వచ్చినప్పుడు రాధ గారు చాలా ఇబ్బందిపడిపోయేవారు. మార్చమని చెప్పి దర్శకుడిని రిక్వెస్ట్ చేసేవారు. 'అగ్నిపర్వతం' సినిమా షూటింగు సమయంలో నేను ప్రత్యక్షంగా చూశాను. విజయశాంతి తరువాత మా సినిమాలలో ఎక్కువగా చేసింది రాధగారే. 'కొండవీటి రాజా' సినిమాలో ఇద్దరూ పోటీపడి నటించారు.'అడవిదొంగ' సినిమాలోనూ రాధగారు అద్భుతంగా నటించారు. శ్రీదేవి – జయప్రద బాలీవుడ్ ను ఏలేస్తున్న సమయంలో రాధగారు కూడా బాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చారు. కావాలనే రాధను పోటీకి తెచ్చారని కూడా అక్కడ చెప్పుకున్నారు. నిజంగానే పోటీకి వెళ్లగలిగే సత్తా ఉన్న మంచి నటి ఆమె. రాధగారికి ఇప్పటికీ ఎంతోమంది అభిమానులు ఉన్నారు. అక్క .. వదిన వంటి పాత్రలతో ఆమె రీ ఎంట్రీ ఇస్తే వాళ్లు ఎంతో సంతోషపడతారు. అందువలన రాధ మళ్లీ వెండితెరపైకి వస్తే బాగుంటుంది. ఓటీటీ సినిమాల పరంగా కూడా సీనియర్ హీరోయిన్లకు ఇప్పుడు మంచి డిమాండ్ ఉంది. చాలామంది కొత్త దర్శకులు .. పాత తరం ఆర్టిస్టుల కోసం వెదుకుతున్నారు. అందువలన రాధగారు రావాలి .. ఆమె అక్కయ్య అంబిక గారు కూడా రావాలని ఆశిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చారు. మరి రాధ రీ ఎంట్రీ ఇస్తుందో లేదో చూడాలి.

# 1000 రోజులు ఆడిన సక్సెస్ ఫుల్ చిత్రాలివే

50 రోజులు 100రోజులు ఆడే సినిమాలే లేవు ఇప్పుడు. ఆ రోజులు పోయాయన్నది అందరికీ తెలిసిన వాస్తవం. ఎప్పుడు వచ్చాం.. ఎంత తెచ్చాం? అన్నది ఇప్పుడు లెక్క. మహా అయితే సినిమా వారం రోజుల్లోనే వీలైనంతన వసూలు చేస్తుంది. లేదంటే ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద తేలిపోయిందనే నిర్ధారించుకోవాల్సిందే. సినిమా లెక్కలు పూర్తిగా మారిన రోజులివి. తొలి వీకెండ్ నాటికే రిజల్ట్ పక్కాగా తేలిపోతోంది. థియేటర్ల వద్ద క్యూ కట్టే రోజులు లేవు. థియేటర్లని అలంకరించడం.. ఫ్లెక్సీలు కట్టడం వరకూ ఓకే కానీ.. స్టార్ హీరోల సినిమా ఏడాది ఆడింది! ఏడాదిన్నర ఆడింది వంటి మాటలు కాలంతో పాటే ఎప్పుడో చెల్లిపోయాయి. కానీ ఇలాంటి సందర్భంలో 1000 రోజులు ఆడిన గోల్డెన్ డేస్ ఏవైనా ఉన్నాయా? అన్నది ఆరా తీస్తే..!అలా ఓసారి టాలీవుడ్ చరిత్రలోకి వెళ్తే 100 రోజులు...150 రోజులు..175 రోజులు ఆడిన సినిమాలు చాలానే ఉన్నాయి. ఇంకా గతంలోకి వెళ్తే 500రోజులు..1000 రోజులు ఆడిన చిత్రాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటి గురించి మాట్లాకుంటే ఆసక్తికర సంగతులే ఉన్నాయి. నటసింహా నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'లెజెండ్' భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రొద్దుటూరులో అర్చనా థియేటర్లో ఏకంగా 1005 రోజులు దిగ్విజయంగా ఆడింది. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' కర్నూలులో ని ఓ థియేటర్లో 1001 రోజులు ప్రదర్శితమైంది. అంతకు ముందు సూపర్ స్టార్ మహేష్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'పోకిరి' ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా కూడా కర్నూలు లో ఓ ఫేమస్ థియేటర్లో 1000 రోజులు ఆడింది. ఇంకా ఓల్డ్ క్లాసిక్ చిత్రాల్లోకి వెళ్తే..బాలకృష్ణ..సుహాసిని..భానుమతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'మంగమ్మగారి మనవడు' చిత్రం 1984 లో కాచీగూడలోని తారకరం అనే థియేటర్లో ఏకంగా 567 రోజులు ఆడి అప్పట్లో రికార్డు సృష్టించింది. ఈ చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకత్వం వహించారు. అలాగే కమల్ హాసన్ బ్లాక్ బస్టర్ చిత్రం 'మరో చరిత్ర' 1978 లో చెన్నైలోని ఓ థియేటర్లో 556 రోజులు ఆడింది. ఈ చిత్రానికి కె. బాలచందర్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఇక ఏఎన్నార్ నటించిన 'ప్రేమాభిషేకం' 1981 లో గుంటూరు.. నెల్లూరు.. విశాఖపట్టణంలో ఏకంగా మూడు చోట్ల 553 రోజులు సక్సెస్ ఫుల్ గా రన్ అయింది. అలాగే నట సార్వభౌమ ఎన్టీఆర్.. అంజలి జంటగా సి. పుల్లయ్య తెరకెక్కించిన లవకుశ 1963 లో 469 రోజులు ఆడింది. అప్పట్లో చాలా సినిమాలు కనీసం 20 సెంటర్లలో అయినా 100 రోజులు సునాయాసంగా ఆడినవి ఉన్నాయి. ఇటీవల ఏపీ మంత్రి పేర్ని నాని రూ.200 కోట్ల వసూళ్లు అంటూ పోస్టర్ పై వేస్తే.. ఆ సినిమా నుంచి కనీసం 25 కోట్లు అయినా పన్ను వసూలవ్వాలని కండీషన్ పెట్టారు. ఇక ఏ సినిమా పోస్టర్ పై అయినా 100 కోట్లు 200కోట్లు కనిపించడం కష్టమే. ఇకపై బంపర్ హిట్టు కొట్టి 100 రోజులు ఆడినా దానిని ఇక బయటికి చెప్పలేరు. ఇదంతా మారిన రోజులకు చిహ్నం. సినీరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఓటీటీల ప్రవేశంతో థియేటర్లకు వెళ్లే జనం పరిమితమవుతున్నారు. ఇంతకుముందులా ఇంటిల్లిపాదీ థియేటర్లకు వెళ్లేది తక్కువే. దీని ప్రభావం వసూళ్ల పై తీవ్రంగానే పడుతోంది.







EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**